నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
సోమవారం, 30 జూన్ 2025
పేజీలు 10


## విద్యార్థులు లేక బోసిపోతున్న ప్రభుత్వ పాఠశాలలు

- కిక్కిరిసిన విద్యార్థులతో వెలుగుతున్న ప్రైవేట్ పాఠశాలలు
- బదిలీపై 44 మంది టీచర్లు వెళ్ళగా, ఎంటిఎస్ టీచర్లు 34 మంది వచ్చారు..



05 పేజీలో



## నో కోచింగ్.. ఓన్లీ క్యాష్ క్యాచింగ్!

అసంతృప్తి లో డీఎస్సీ అభ్యర్థులు

### నీరుగారిన ప్రభుత్వ లక్ష్యం

- హరే శ్యామ్ డైరెక్షన్ లో అవినీతి అధికారులకు తాయిలాలు
- కూటమి పార్టీ ముఖ్యుల పర్యవేక్షణ లోపం
- ఆ కోచింగ్ నిర్వాహకులకు ఇద్దరు ఎమ్మెల్యేలు, ఓ మంత్రి చేయూత
- ఇది డీఎస్సీ కోచింగ్ పేరుతో ప్రభుత్వ ఖజానా లూటి

02 పేజీలో


గాండ్లపెంట మండల ప్రజలకు
తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రజాప్రతినిధులకు
కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు మిత్రులకు
SLV బోర్‌వెల్స్ వారి తరుపున
సూర్య
నేటి దినపత్రిక సూర్యకు
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ.బుసనగారి రవి కుమార్ రెడ్డి
తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్
గాండ్లపెంట
శ్రీ.కందికుంట వెంకట ప్రసాద్
కదిరి నియోజకవర్గ
ఎమ్మెల్యే



గాండ్లపెంట మండల ప్రజలకు, వై.ఎస్.ఆర్‌సిపి నాయకులకు
ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు.
సూర్య
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ.వై.వి శంకర్ నాయుడు
వైకాపా మండల వైస్ కన్వీనర్
మాజీ మండల ఆర్ బి కె చైర్మెన్
గాండ్లపెంట
శ్రీ॥గౌ॥బి.ఎస్.మగ్బూల్ అహ్మద్
వైసీపీ సమన్వయ కర్త,కదిరి నియోజకవర్గం


## జిల్లా ఖజానా ప్రధాన కార్యాలయంలో అకౌంటెంట్ రెడ్డి గారి అవినీతి లీలలు




జిల్లా ఖజానా కార్యాలయాల్లో అవినీతి తిమింగలాలు.

ఏటీఓకి ఒక రేటు.. రెడ్డి గారికి ఒక రేటు.

ప్రతినెల రెడ్డి గారి చేతిలో సర్వీస్ పెన్షన్లు 50 ఫ్యామిలీ పెన్షన్లు 20 ట్రాన్స్ఫర్ పెన్షన్లు 10 దాకా ఆయన చేతి నుంచి వెళ్లాల్సిందే

మిగతా 02 ››


పదవీ విరమణ శుభాకాంక్షలు
వృత్తినే దైవంగా భావించి ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్. హిందూపురం డివిజన్‌లో నిస్వార్థంగా సేవలందిస్తూ, సహోద్యోగులకు సహకరిస్తూ, అధికారులతో మన్ననలు పొందుతూ, విద్యుత్‌శాఖకు తమ వంతు కర్తవ్యాన్ని అందించిన శ్రీ ఎల్. ఈశ్వరయ్య గారు, లైన్‌మెన్
శ్రీ ఎల్. ఈశ్వరయ్య & శ్రీమతి ఎల్. మాలతి
30-6-2025న పదవీ విరమణ చేయుచున్న సందర్భముగా శుభాకాంక్షలు..
మీ భవిష్యత్తు జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటూ...
మీ..
శ్రీమతి అరుణ,
కె.ఎన్.గంగాధర్
ఎంపీటీసీ, కోడిపల్లి, లేపాక్షి మండలం



సూర్య
నేటి దిన పత్రిక వార్షికోత్సవ
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ
అనతికాలంలోనే అశేష ప్రజానికానికి చేరువైన
నేటి దినపత్రిక సూర్యకు
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కిరణ్ కుమార్ రెడ్డి
R.W.S.J.E
గాండ్లపెంట




## హిర్దేహాల్ వద్ద కర్మాగారం!!

- త్వరలోనే ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధమైన కర్మాగారం యాజమాన్యం
- కాలుష్య కోరల్లో చిక్కుకున్న ప్రజలు
- కర్మాగారాల రాకతో పాడె మోస్తున్న ప్రజలు
- అనంత జిల్లాలో అత్యధిక కాలుష్యం కలిగిన ప్రాంతమే ఇది
- హీరేహాళ్ ప్రాంత ప్రజలకు పట్టిపీడిస్తున్న కర్మాగారాలు
- కొత్త కర్మాగారం ధనలక్ష్మి ఇండస్ట్రీస్ రాకతో ప్రజలకు ఒరిగేనా?

04


నిజాలను నిర్భయంగా రాస్తూ...
ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నా..
సూర్య
నేటి దినపత్రిక సూర్యకు
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ.దొనికొండ ఆనంద్
గాండ్లపెంట మండల టీడీపీ నాయకులు
రాష్ట్రవాల్మికి సేవ సంఘం జాయింట్ సెక్రటరి
శ్రీ.అక్రం బాషా
తెలుగుదేశం పార్టీ మైనార్టి నాయకులు
గాండ్లపెంట



పదవీ విరమణ
"ఆత్మీయ సన్మాన సభ"
తేది : 30-06-2025 సోమవారము
నీతి, నిజాయితి మరియు అంకిత భావంతో దాదాపుగా 43 సంవత్సరముల కాలంపాటుగా వివిధ పదవులలో పురపరిపాలన శాఖలో పనిచేస్తూ నేడు రెవెన్యూ ఆఫీసరుగా విధులు నిర్వహిస్తూ
"పదవీ విరమణ చేయుచున్న"
శ్రీ జెమ్ములపాటి శ్యామరాజ్ గారికి
రెవెన్యూ అధికారి, డోన్ పురపాలక సంఘము, డోన్ పట్టనము.
పదవీ విరమణ సందర్భముగా శుభాకాంక్షలు.
ఇట్లు : కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు



## మార్కెట్‌యార్డ్ చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగు తమ్ముళ్లు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంత్ రెడ్డి జన్మదినోత్సవం వేడుకను తెదేపా నాయకులు ఆదివారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదినోత్సవ సందర్భంగా ఆయనకు పూల మాలలతో, శాలువాతో నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నాగలాపురం గోవిందు, నాగలాపురం టిడిపి నాయకులు, సోమలాపురం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన పై తొలి అడుగు




**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** విజయవాడ లో "సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి టీడీపీ" కార్యక్రమంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీడీపీ ముఖ్యనేతలతో ఆదివారం విస్తృత స్థాయి సమావేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ , అనంతపురం జిల్లా ఏ డి సి సి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు కాటప్పగారి రామలింగారెడ్డి , గాజుల ఆదేన్న రాష్ట్ర కార్యదర్శులు ఆదినారాయణ , రాయల్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఖజానా ప్రధాన కార్యాలయంలో

# అకౌంటెంట్ రెడ్డి గారి అవినీతి లీలలు

▸▸ మొదటి పేజీ తరువాయి

జిల్లా ఉన్నతాధికారులు ఇవన్నీ తెలిసి వ్యవహరిస్తున్నారా లేక తెలియక మిన్నకుంటున్నారా ఆ దేవుడికే తెలియాలి.

జిల్లా అధికారి డిడి దగ్గర సంతకాలు నిలబడవు. ఆయన టేబుల్ పైకి వెళ్ళిన మరుక్షణం సంతకాలు చేసి ఇచ్చేస్తారు.

ఆయన నిజాయితీగా వ్యవహరిస్తారు.

కింది స్థాయి అధికారుల దగ్గరికి వెళ్లి సంతకాలు పెట్టించుకోవాలంటే కచ్చితంగా వారు చెప్పిన రేటు కప్పం కట్టాల్సిందే..

లేకపోతే ఆన్లైన్లో లొసుగులను చూపిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న అకౌంటెంట్ ఏటిఓ

**నాన్ డ్రాయల్ 5 వేలు. సర్టిఫికేట్ మీద సంతకం పెట్టాలంటే ఒక రేటు.**

**పెన్షన్ మంజూరు చేయాలంటే 10 వేలు ఒక రేటు.**

**పెన్షన్ ట్రాన్స్ఫర్ చేయాలంటే ఒక రేటు**

**రెడ్డి గారి మాటే,, ఫైనల్,,**

**ఏటీఓ కి ఒక రేటు రెడ్డి గారికి ఒక రేటు.**

**అనంతపురం, మేజర్‌న్యూస్ :**

అనంతపురం జిల్లా వ్యాప్తంగా నెల నెల పదుల సంఖ్యలో పెన్షన్లు మంజూరు అవుతూ ఉంటాయి. జిల్లా ఖజానా కార్యాలయంలో కప్పం కడుతూ సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో కూడా కప్పం కటాల్సిందే ,లేనిపక్షంలో పెన్షన్లు మంజూరు కావు, సరి కదా ఆన్లైన్లో సమస్యలు ఉన్నాయని ఎన్ని నెలలు కాలర్ ఎలా తిరిగినప్పటికీ న్యాయం జరగదు అనే ఉద్దేశంతో పెన్షనర్లు చేసేదేమీ లేక అడిగినంత ఇచ్చి పనులు చేయించుకోవాల్సిన పరిస్థితి అనంతపురం నగరంలో ఏర్పడుతూ ఉంది.

# నో కోచింగ్.. ఓన్లీ క్యాష్ క్యాచింగ్ !!

**ఏపీ క్రైమ్, మేజర్ న్యూస్ :**

తరగతులు జరగలేదు కోచింగ్ అసలే ఇవ్వలేదు, ఏదైతే ఆ డిఎస్సీ అభ్యర్థులు జరగకూడదని ఊహించారో అదే జరిగింది. విద్యాశాఖకు సంబంధించిన ఆ అవినీతి అధికారులు ఆశించినట్లే వారి వారి సొంత ఖజానాను నింపుకున్నారు. ప్రభుత్వ లక్ష్యంను, ఉద్దేశాన్ని నీరుగార్చారు. అభ్యర్థులకు, పట్టభద్రులైన నిరుద్యోగ విద్యార్థులకు డీఎస్సీ కోచింగ్ ఇవ్వకుండానే ఇచ్చినట్లుగా ప్రభుత్వం ప్రకటించిన ఆ రూ. కోట్లు సొమ్మును ఎంచక్కా విద్యాశాఖలోని ఆ కొందరు ఉన్నతాధికారులతో చేతులు కలిపి అరే శ్యామ్ డైరెక్షన్ లో పంపకాలు వేసుకొని మరి పంచుకుతిన్న ఉదాంతం వెలుగులోకి వచ్చింది.

### సేమ్ రిపీట్ డీఎస్సీ అభ్యర్థులకు ఆ కోచింగ్ సెంటర్లు ఝునక్ ఝునక్, పాయల్ పాయల్

ఆ వివరాలను ఒకసారి పరిశీలిస్తే ఎస్సీ ఎస్టీ డీఎస్సీ అభ్యర్థులకు మెగా డీఎస్సీ శిక్షణ పేరుతో 2024 అక్టోబర్లో కొన్ని కోచింగ్ సెంటర్లను ఎంపిక చేశారు. ప్రభుత్వ లక్ష్యం ఉద్దేశం మంచిదే అయినప్పటికీ విద్యాశాఖలో ఉన్న కొన్ని అవినీతి తిమింగలాల కారణంగా ప్రభుత్వ సొమ్ము పక్కదారి పట్టింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 43 మంది కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు దరఖాస్తు చేసుకున్నారు అయితే అన్ని అర్హతలు ఉన్న డీఎస్సీ కోచింగ్ సెంటర్ల నిర్వాహకులను పక్కనపెట్టి ఓ మూడు కోచింగ్ సెంటర్లకు మొదట ఎంపిక చేశారు. తర్వాత ఏం జరిగిందో ఏ మేరకు డబ్బులు చేతులు మారాయో తెలియదు కానీ మరో మూడు కోచింగ్ సెంటర్లను మొత్తానికి ఆరు కోచింగ్ సెంటర్లను ఎలాంటి అర్హత పరిగణలోకి తీసుకోకుండా ఇష్టం వచ్చినట్లు ఎంపిక చేశారు. అనుకున్నదే తడవు గా ఈ దొంగ బిల్లులకోసం ప్రైవేటు కోచింగ్ సెంటర్లు అందరినుండి గత వారమే కమీషన్ రూపంలో డబ్బులు సేకరించి ఈ కోచింగ్ సెంటర్లకు సహకరించిన ఆ అవినీతి అధికారులకు సినిమాలు, సీరియల్స్ తీసిన ఒక తిరుపతిలోని కోచింగ్ సెంటర్ డైరెక్టర్, విజయవాడ సమీపం లోని ఒక డైరెక్టర్లు మధ్యవర్తులు గా వ్యవహరిస్తూ సిండికేట్ నడిపించినట్టు తెలిసింది.

### కొన్ని కోచింగ్ సెంటర్లలో మోసాలు

ఉదాహరణకు కాకినాడ సమీపంలోని ఒక కోచింగ్ సెంటర్ ఎపుడు ఒక డీఎస్సీ బ్యాచ్ కూడా నిర్వహించలేదు. అయిన సోషల్ వెల్ఫేర్ వారు ఈ కోచింగ్ సెంటర్ ను ఎంపిక చేశారు. అయితే వీరు ఒక్క క్లాసు కూడా నిర్వహించకుండా ఒక్కో అభ్యర్థికి రోజువారీగా 150 రూపాయలు ఇచ్చి హాజరు వేయించుకున్నారనీ సమాచారం.

### అదేవిధంగా :

అనంతపురం, తిరుపతిలో కోచింగ్ సెంటర్లు ఇంటెన్సివ్ బ్యాచ్ అని అడ్వర్టైజ్ మెంట్ చేసి అభ్యర్థులను చేర్చుకున్నారు. ఇందులో హాస్టల్ ఎగ్జామ్స్ మాత్రమే నిర్వహిస్తామని కేవలం హాస్టల్ మాత్రమే ఇచ్చారు. కర్నూలులో కేవలం 3 సబ్జెక్టులు క్లాసులు పెట్టీ మమ అని ప్రోగ్రామ్ పూర్తి అయినట్టు ప్రకటించారు. నెల్లూరు , చిత్తూరు ఇంకా చాలా కోచింగ్ సెంటర్లు డీఎస్సీ అభ్యర్థులకు ఇచ్చే ఫీజుతో గవర్నమెంట్ టీచర్లు అయినా ఫ్యాకల్టీ లతో దొంగగా క్లాసులు చెప్పిస్తాం అని వారికి సన్మానం చేయాలని కూడా అభ్యర్థుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు తెలిసింది. మరికొన్ని కోచింగ్ సంస్థలు స్కూల్ అసిస్టెంట్లకు కోచింగ్ ఇవ్వకున్నా బిల్స్ పెట్టుకున్నారు. మరికొన్ని ఎస్జీటీ కూడా ఇవ్వకుండానే ఓన్లీ హాస్టల్ మాత్రమే కల్పించి పెట్టుకున్నారు మరి కొన్ని హాస్టళ్లలో అధికారుల పర్యవేక్షణలో భోజనమే సరిగ లేకున్నా కోచింగ్ ఇవ్వకుండా అడ్మిట్ కార్డు ఇస్తే 2000, కోచింగ్ రాకుండా ఉంటే 3000, హాస్టల్లో ఉంటే ఇంకో రేటు ఇలా కొన్ని కోచింగ్ సెంటర్లు అధికారులను సరిచేసుకున్నట్లు తెలిసింది.

ఇదే కాదు ఆన్లైన్ ఆఫ్లైన్ క్లాసెస్ అని తేడా లేకుండా అధికారులను రాజకీయ నాయకులు అడ్డం పెట్టుకొని సొమ్ము చేసుకున్నారు. ఇలా ఒక్కొక్క కోచింగ్ సెంటర్ ఒక్కొక్క రీతిలో 90 రోజుల కోచింగ్ అని 45 రోజులకే ముగించి తరగతులు సక్రమంగా నిర్వహించకుండానే 5000 మంది విద్యార్థులకు డబ్బు ఇచ్చి దొంగ బయోమెట్రిక్ అటెండెన్స్ వేయించుకున్నారని

### మొత్తం మోసమే...

ప్రభుత్వ కోచింగ్ కొరకు 6300 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు ఇందులో 10కి 3/4 వంతు మందికూడ క్లాసులకు వెళ్లలేదని సోషల్ వెల్ఫేర్ వారు తెలుపుతున్న ముఖ హాజరు నివేదికలో తెలుస్తుంది. ఇలా ఎందుకు హాజరు కావడం లేదనీ ఆ సంబంధిత అధికారులు పరిశీలిస్తే నాణ్యత లేదని అలాగే నోటిఫికేషన్ వచ్చాక టైం లేదని హాజరు అవ్వలేదనీ తెలిసింది. అయితే లేడికి లేచిందే పరుగు అన్నట్లుగా హాజరుతో నిమిత్తం లేకుండా మొత్తం అందరి పేరు మీద బిల్లులు కోచింగ్ సెంటర్లకు చెల్లించే ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ కోచింగ్ ద్వారా డీఎస్సీ అభ్యర్థులకు ఎలాంటి ఉపయోగం లేకున్నా బిల్లులు చెల్లింపుకు సిద్ధం కావడంపై డీఎస్సీ అభ్యర్థులు కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ప్రజాధనాన్ని దోచుకుంటున్న ఈ కోచింగ్ సెంటర్ల నిర్వాహకులపై వారికి సహకరిస్తున్న అధికారులపై ఏసీబీ విజిలెన్స్ విశిత పరిశీలన చేసేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ , ముఖ్య మంత్రివర్యులు చంద్రబాబు విచారణకు ఆదేశించి అవినీతికి పాల్పడుతున్న సంబంధిత కోచింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్సీ అభ్యర్థులు ఏపీ ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ బడిని కాపాడుకుందాం..

## యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** విద్యార్థులకు నాణ్యమైన విద్య నైతిక విలువలు నేర్పడం ద్వారా ప్రభుత్వ బడి పట్ల తల్లిదండ్రులకు నమ్మకాన్ని కలిగించే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని యూటీఎఫ్ కార్యదర్శి వర్గ సమావేశము పిలుపునిచ్చిందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య తెలియజేశారు. ఆదివారం యుటిఎఫ్ జిల్లా కార్యాలయం అనంతపురంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశము జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైనదని ఉపాధ్యాయులపై నమ్మకంతో తల్లిదండ్రులు ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్చుతున్నారని తెలిపారు. చదవడం, రాయడం, నైతిక విలువలు విద్యార్థులకు నేర్పడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని కోరారు. బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్చడానికి డ్రైవ్ చేపట్టాలని కోరారు. రోజు వారు పనికి వెళ్లే తల్లిదండ్రుల పిల్లలు ఎక్కువమంది ప్రభుత్వ బడికి వస్తున్నారని వారికి ప్రేమ పూర్వకంగా బోధించడం ద్వారా మంచి పౌరులుగా తయారు చేయాలని కోరారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య మాట్లాడుతూ..




పాఠశాల ప్రారంభ దినాల నుండి విద్యలో వెనుకబడిన విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తిని కల్పించడానికి కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తిలో వచ్చే సమస్యలపై పోరాటం చేస్తూనే విద్యార్థులకు విద్య నేర్పడం లో చిత్తశుద్ధిని ఉపాధ్యాయులను ప్రదర్శించాలని కోరారు. యుటిఎఫ్ శ్రేణులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి నిరంతరం భాగస్వామ్యం కావాలని కోరారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి లింగమయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, జిల్లా కార్యదర్శులు అబ్దుల్ వహాబ్ ఖాన్, శేఖర్, రాముడు, సుబ్బరాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ, ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్ తదితరులు హాజరయ్యారు.





# సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయండి.. సీపీఐ

**శింగనమల,మేజర్ న్యూస్ :** పుట్లూరు మండల కేంద్రంలో సీపీఐ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.గ్రామ శాఖ కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతులకు నష్టం కలిగించే స్మార్ట్ మీటర్లు బోరుబావులకు బిగించే పద్ధతి మానుకోవాలని సూచించారు.ఉపాధి హామీ శ్రామికులు చేసిన పనులు పెండింగ్ బిల్లులు వెంటనే అమలు చేయాలన్నారు.ఉపాధిహామి పనులను వ్యవసాయ పనులకు అనుసంధానం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దన్న, దేవరాజు,లలితమ్మ, రమేష్, ప్రభాకర్, రమణ, శ్యామల,కీర్తన తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటి ఏంపిక..... పుట్లూరు గ్రామ సీపీఐ పార్టీ నూతన శాఖ కార్యదర్శిగా పెద్దరాజు, సహాయ కార్యదర్శిగా దావీద్, ఏడు మంది సభ్యులను ఏకగ్రీవంగా ఏంపిక చేశారు.

# వృద్ధురాలు ముత్తక్క దారుణ హత్య

**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మణూరు గ్రామానికి చెందిన ముత్తక్క (78) అనే వృద్ధురాలి హత్య జరిగినట్లు సీఐ నగేష్ బాబు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు వృద్ధురాలు ముత్తక్క అనుమానస్పద స్థితిలో పడి ఉండడంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు తమకు సమాచారం అందించారని ఆయన తెలిపారు. వెంటనే మనూరు గ్రామానికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. తమకు వచ్చిన సమాచారం మేరకు వృద్ధురాలు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె రామలక్ష్మి కి అశ్విని అనే కూతురు ఉందని ఆమె భర్త చనిపోవడంతో రొ ద్దం గ్రామానికి చెందిన రహీం అనే వ్యక్తితో అక్రమ సంబంధం కలిగి ఉందన్నారు. శనివారం వృద్ధురాలు ముత్తక్కను చూడడానికి మనవరాలు అశ్వినితోపాటు రహీం కూడా మనూరు గ్రామానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. వారు అదే రోజు రాత్రి వృద్ధురాలు ముత్తక్క ఇంటికి వెళ్లి గొడవ పడినట్లు తెలిపారు. వృద్ధురాలు మెడలో బంగారు గొలుసు కనిపించడం లేదని మనవరాలు అశ్విని రహీం బంగారు గొలుసు కోసం వృద్ధురాలు ముత్తక్కను హత్య చేసి ఉంటారని తమకు సమాచారం ఉందని సీఐ నగేష్ బాబు తెలిపారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తేలనన్నట్లు ఆయన



తెలిపారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ నగేష్ బాబు తెలిపారు.



## టెంపో, ద్విచక్ర వాహనం ఢీ .. ఒకరి మృతి..



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన ఓ తండ్రి కర్ణాటకలోని బళ్లారి లో చదువుతున్న తన కూతురు ని చూసుకొని ద్విచక్ర వాహనంలో తిరుగు పయనం లో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన ఘటన మండల కేంద్రానికి సమీపంలో జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. హీరేహాళ్ గ్రామానికి చెందిన షబ్బీర్ అనీ వ్యక్తి హీరేహాళ్ గ్రామ సమీపంలో అతను పెట్టుకున్న హెల్మెట్ కింద పడిపోవడంతో టూ వీలర్ వాహనదారుడు బ్రేక్ వేయగా వెనుక వస్తున్న టెంపో ట్రావెలర్ వెనుక నుండి వచ్చి ఢీ కొట్టడంతో టూ వీలర్ నడిపిస్తున్న షబ్బీర్ ఎగిరి కింద పడి తీవ్ర రక్తస్రావం కాగా, అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతుడికి ఒక కూతురు ఇద్దరు కొడుకులు సంతానం. షబ్బీర్ మృతితో కుటుంబంలో విషాదఛాయలు కమ్ముకున్నాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## సౌత్ జోన్ పెంకాక్ సిలాట్ పోటీలకు ఎంపిక

**హిందూపురం కల్చరల్ మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నుండి నంద్యాల లోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో జరిగిన 13 వ రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా విద్యార్థులు పాల్గొన్నారు.రాష్ట్రం నుండి గుంటూరు, పల్నాడు, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు. బాలికల టాండింగ్ సీనియర్ విభాగంలో షేక్ నస్రీన్ , జూనియర్ విభాగంలో శరణ్య, మదీహ, ప్రణవి, మానస లు మొదటి స్థానాల్లో నిలిచారు. ప్రీ జూనియర్ దివ్య, ప్రీ టీన్ విభాగంలో తన్విత రెడ్డి, మఖాన్ విభాగంలో మధుర, మీనా, ఆఫిఫా కౌసర్ లు బంగారు పతకాలను సాధించారు.టాండింగ్ బాలుర జూనియర్ విభాగంలో దరుణ్ ఆదిత్య , ప్రీ టీన్ విభాగంలో దుర్గా స్మరన్ బంగారు పతకాన్ని, ఈశ్వర్ సిల్వర్ మెడల్ సాధించారు.రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని పతకాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను సౌత్ జోన్ పెంకాక్




సిలాట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.మనోజ్ సాయి, ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ భాస్కర్, ఏపీ పెంకాక్ సిలాట్ ట్రెజరర్ జనార్దన్ రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా ప్రెసిడెంట్ రఫీక్ అహ్మద్, ట్రెజరర్ రియాజ్ భాష లు అభినందించారు. వీరు జూలై 18 నుండి 20 వరకు తిరుచిలో జరిగే సౌజన్ పోటీలలో పాల్గొననున్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేత



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం కొడిగేపల్లి కి చెందిన కార్పెంటర్ మహబూబ్ బాషా కుమారుడు నాలుగు సంవత్సరాల నుండి అనారోగ్యం తో బాధపడుతున్నట్లు ఆల్ ఇందా దాద్ ట్రస్ట్ సభ్యులు దృష్టికి రావడంతో వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ట్రస్ట్ నుంచి 25,500 రూపాయలు అందజేసినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి, అల్ ఇందాద్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా తోడుగా ఉంటామని ధైర్యం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఎండిఎస్ అమన్, కార్యదర్శి కుమార్ ఫరూక్, క్యాషియర్ అర్ఫాద్జా, యిన్ కార్యదర్శి ఉస్మాన్, బ్లడ్ ప్రెసిడెంట్ సాదిక్, మెంబెర్స్ అనేస్ పాల్గొన్నారు.

## పూర్వపు సహచర విద్యార్థులు ఆర్థిక సాయం

**తలుపుల, మేజర్ న్యూస్ :** మండలం లోని ఉబ్బర వాండ్లపల్లి గ్రామంలో నివాసముంటున్న కే. వెంకట నారాయణ గత కొన్ని నెలలుగా పెరాల్సిస్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకొన్న ఉబ్బరవాండ్లపల్లి జడ్పీ హైస్కూల్లో 1985 –86 సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యా ర్థులు వై. బ్రహ్మానంద రెడ్డి.( బ్రహ్మ ఆప్టికల్స్ కదిరి), చింతకాయల రెడ్డి శేఖర్ నాయుడు (అనంతపురం ). కే. కృష్ణమోహన్ నాయుడు, కెవి రమణ, ఎన్. భారతి సహచర స్నేహితుడిని పలకరించి.. సహృదయంతో రూ. 22 వేలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి ఉన్న రోజుల్లో కూడా మన పూర్వపు విద్యార్థులు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



## ముగిసిన వేదపరీక్షలు.. వేద పారాయణం

### వేద విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత



**కదిరి, మేజర్ న్యూస్ :** శ్రీ ఖాద్రీ క్షేత్ర బ్రాహ్మణ సమైక్య సేవా సంఘం వారి ఆధ్వర్యంలో పట్టణంలోని దత్త ఫంక్షన్ హాల్ నందు శ్రీ జనార్దనానంద సరస్వతీ వేద విద్వన్మహా కార్యక్రమం ఆదివారం తో ముగిసింది. చివ రిరోజు కార్యక్రమంలో భాగంగా ఉదయం గోపూజ కార్యక్రమంతో ప్రారంభమై వేదప రీక్షలు వేద పారాయ ణము నిర్వహించారు. కృష్ణ, యజుర్వేద విద్వాంసులచే వేద స్వస్తి తర్వాత తుములూరి సాయి నాథ శర్మ , చైర్మన్ జనార్దనానంద సరస్వతీ స్వామి అధ్యక్షతన సభ వహించారు. ఈ సభలో వేద విద్యార్థు లకు మెరిట్ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. పండితులకు ఘనంగా సత్కరించారు. తద నంతరం బ్రహ్మశ్రీ డా.మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి, డా. ముష్టి పవనకుమార శర్మ లచే ధార్మిక ప్రవచనములు, ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథి గా దువ్వూరి ఫణి యజ్ఞేశ్వర యాజులు, గౌరవ అతిథిగా వేదుల, కదిరి ఆర్డీవో వెంకట సన్యాసి శర్మ, ఆ పాల్గొన్నారు. ఆత్మీయ అతిథిగా వేణుగోపాల్, కార్య దర్శి, అఖిల భారత కరివెన బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం బాబు ప్రకాష్, క్రిష్ణాచారి పాల్గొన్నారు. చివరగా పాపయ్య శాస్త్రి వందన సమర్ప ణతో సభ ముగించారు.

## ఆశా కార్యకర్త పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

**అమడగూరు, మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల జవకలకొత్తపల్లి గ్రామ సచివాలయం పరిధి లోని, కందుకూరిపల్లి గ్రామానికి ఆశ కార్యకర్త నియామకం కోసం దరఖాస్తు చేసుకోవాలని వైద్యాధికారిని అపర్ణ తెలిపారు. ఈ గ్రామా నికి ఆశా కార్యకర్త నియామకం కొరకు అర్హులైన వారిని ఎంపిక చేస్తామన్నారు.
అభ్యర్థులు కందుకూరిపల్లి గ్రామాని కి చెందిన వారై ఉండాలి, కావున అర్హులైన అభ్యర్థులు 30 నుండి జూలై 04 తేదీ లోపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆమడగూరు నందు కానీ సంబంధిత గ్రామ సచివాలయం, జవకల కొత్తపల్లి నందు గాని తమ దరఖాస్తులను అందజేయాల్సిందిగా వైద్యాధికారి డాక్టర్ అపర్ణ తెలియజేశారు.

## సిఫార్సులకే అనుకూలమైన స్థానాలు

### - రెండవ రోజు కొనసాగిన వెల్ఫేర్ అసిస్టెంట్ బదిలీలు

### - డిస్ ప్లే బోర్డులో ఖాళీల వివరాలు ఎందుకు ప్రదర్శించలేదని ఉద్యోగ సంఘాల నిలదీత

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లా వెల్ఫేర్ అసిస్టెంట్ బదిలీలలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు సిఫార్సులు ఉన్న వారికే అనుకూలమైన స్థానాలు లభిస్తున్నాయి. సిఫార్సులు లేని అభ్యర్థులు అధికారులు ఇచ్చిన స్థానాలు తీసుకొని వెళ్ళిపోతున్నారు. రెండో రోజు అంబేద్కర్ భవన్లో వెల్ఫేర్ అసిస్టెంట్ లో బదిలీ ఉదయం 8 గంటలకే ప్రారంభమైంది. తొలుత స్పౌజ్ కేటగిరి వెల్ఫేర్ అసిస్టెంట్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. స్పౌజ్ కేటగిరిలో సీరియల్ నెంబర్ 7 లో ఉన్న ఈశ్వర్ ప్రతాప్ రెడ్డి అనంతపురం రూరల్ మండలంలో ఎక్కడ ఒకచోట స్థానం ఇవ్వాలని కోరగా, అనంతపురం రూరల్ మండలంలో ఎక్కడ ఖాళీలు లేవని, అన్ని బ్లాక్ చూపించడంతో గార్లదిన్నె మండలం బుదేడు గ్రామ సచివాలయం కు కేటాయించారు. అయితే బుదేడు గ్రామంకు అనంతపురం జిల్లా నుంచి దాదాపు 30 కిలోమీటర్ల దూరం ఉంది. ఆ ఉద్యోగికి స్పౌజ్ కు విరుద్ధంగా స్థానం కేటాయించారు. ఇలా అనేకంగా అనంతపురం రూరల్, రాప్తాడు, బుక్కరాయసముద్రం దగ్గర మండలాల్లోని ఎక్కడ ఖాళీలు చూపించకుండా... అన్ని సిఫార్సులకే దగ్గర స్థానాలు కేటాయించి బ్లాక్ లో పెట్టడంపై వెల్ఫేర్ అసిస్టెంట్ ఉద్యోగ సంఘాల నాయకులు కౌన్సిలింగ్ కు కేంద్రానికి వచ్చి అధికారులను నిలదీశారు. అధికారులు కూడా వెల్ఫేర్ అసిస్టెంట్ లే సిఫార్సు లేఖలు తెచ్చి.. ఇప్పుడు వారే ప్రశ్నిస్తే ఎలా అని సమాధానం ఇచ్చారు.

**వెల్ఫేర్ అసిస్టెంట్ల బదిలీ అంతా గందరగోళమే?**

వెల్ఫేర్ అసిస్టెంట్ల బదిలీలలో ఒక ప్రణాళిక లేకుండా... ముందస్తు ఖాళీలను డిస్ ప్లే బోర్డులో చూపించకుండా... అనంతపురం రూరల్ మండలం లో 35 స్థానాలు అన్ని బ్లాక్ చేయడం , దగ్గర మండలాల్లోని గ్రామాల్లో కూడా మెజార్టీ గ్రామాలు ఖాళీలు చూపించకుండా బ్లాక్ పెట్టడంపై సీనియార్టీ జాబితాలో, ర్యాంక్ లో ముందు వరుసలో ఉన్న అభ్యర్థులకు అధికారులు అన్యాయం చేశారని ఉద్యోగ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్ లో బదిలీలలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు సిఫార్సుల లేఖల ముసుగులో.. పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. బదిలీలు పూర్తి జాబితా వెలువడిన తర్వాత వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి.



నింబగల్లు బండల చెరువులో దర్శనమిస్తున్న నీటి నిల్వలు

# తాగునీటి అవస్థలు.. పట్టించుకోని అధికారులు!

పట్టణంలోని గ్రామీణ తాగునీటి సరఫరా కార్యాలయం





ఇంటి అవసరాలకు ట్యాంకర్ల నీటిని కొనుగోలు చేస్తున్న దృశ్యం

మోటార్లు వేసినా నాలాలకు నీరందడం గగనమే

క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కరువు

**అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది ఉరవకొండ పట్టణంలోని పలు కాలనీల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి దుస్థితి. మేజర్ పంచాయతీ పరిధిలోని తలారి వీధి, ఎస్ ఎల్ ఎన్ కాలనీలతో పాటు పలుచోట్ల గత నాలుగు నెలల నుంచి నీటి సరఫరా పూర్తిస్థాయిలో స్తంభించి పోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం.**

- పలు కాలనీల్లో రెండు నెలలుగా స్తంభించిన నీటి సరఫరా
- ఇంటి అవసరాలకు ట్యాంకరు రూ.200లు వెచ్చించి కొనాల్సిందే
- బిందెడు శుద్ధ జలాన్ని రూ.10లకు కొనుక్కునే దుస్థితి

ఉరవకొండ, మేజర్ న్యూస్ :

తాగునీటి ఎద్దడిని పలుసార్లు అధికారులకు తెలిపిన వారు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. నింబగల్లు వద్ద బండల చెరువులో అవసరమైనంత నీటి నిల్వలు ఉన్నా ప్రజలకు సక్రమంగా నీరందించడంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు విఫలమవుతున్నారని పలువురు విమర్శిస్తు న్నారు. కాలనీలకు 20 రోజులకు ఒకసారి తాగునీరు వదిలినా నాలాలకు తాగునీరు అందకపోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సరఫరా సమయంలో మోటార్లు వేసినా కులాయిల వెంబడి నీరు రావడం గగనంగా మారిందని, కేవలం గాలి మాత్రమే రావడంతో నాలాలు సైతం మొరాయిస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. దీంతో కాలనీవాసులు తాగునీటికి తీవ్రమైన ఇక్కట్లు భరించాల్సి వస్తోంది. దీంతో వందలాది రూపాయలు ఖర్చుపెట్టి ప్రైవేటు వ్యక్తులతో ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసే పరిస్థితి నెలకొందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీంతో బిందెడు శుద్ధ జలం రూ.10లకు కొనసిందేనని, ఇంటి అవసరాలకు ట్యాంకరు రూ.300లు వెచ్చించ్చి కొనుక్కునే దుస్థితి తప్పడం లేదని అంటున్నారు. అధికారులు నీటి సరఫరా చేస్తున్నామని ప్రకటనలు చేస్తున్నారే తప్ప తాగునీటి వ్యవస్థ సక్రమంగా జరగడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గత మండల సర్వసభ్య సమావేశాల్లో తాగునీటి ఇబ్బందులను అధికారులు, పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లినా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమస్యను పరిష్కరించిన పాపాన పోలేదు. పలుమార్లు తాగునీటి అవస్థలు పరిష్కరించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు డిఈఈ అంజుమన్ సఫ్రీన్, జేఈఈ ఐజయ్య దృష్టికి తీసుకెళ్లినా అదిగో, ఇదిగో అంటున్నారే తప్ప క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారు.

దీంతో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించకుండా, అలసత్వం ప్రదర్శిస్తూ కేవలం కార్యాలయాలకే పరిమితమైనట్లు బహిరంగ విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తాగునీటి వెతలు తీర్చకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తు న్నారని, ఇంకెన్ని నెలలు తాగునీటి ఇబ్బందులు భరించాలని ప్రజలు సతమతమవుతున్నారు. గతంలో ఇంత తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఎన్నడూ కనపడలేదని, ఇప్పటికైనా ఆర్డబ్ల్యు అధికారులు స్పందించి, తాగునీటి సరఫరా స్తంభించిన ప్రాంతాలను సందర్శించి , సమస్యను గుర్తించి ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను తీర్చాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

---

# హిర్దేహాల్ వద్ద కర్మాగారం!


- త్వరలోనే ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధమైన కర్మాగారం యాజమాన్యం
- కాలుష్య కోరల్లో చిక్కుకున్న ప్రజలు
- కర్మాగారాల రాకతో పాడె మోస్తున్న ప్రజలు
- అనంత జిల్లాలో అత్యధిక కాలుష్యం కలిగిన ప్రాంతమే ఇది
- హీరేహాళ్ ప్రాంత ప్రజలకు పట్టిపీడిస్తున్న కర్మాగారాలు
- కొత్త కర్మాగారం ధనలక్ష్మి ఇండస్ట్రీస్ రాకతో ప్రజలకు ఒరిగేనా?

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :

**ఇప్పటికే ఆ మండలంలో అత్యధిక గాలి కాలుష్యం, శబ్ద కాలుష్యంతో అట్టుడుకుతున్న ఆ ప్రాంతాన్ని కర్మాగారాలే పాడె మోస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.. ఆ మండలంలో కర్మాగారాలు అత్యధికంగా ఉండడంతో ప్రజలు అనారోగ్యం పాలవడంలో సందేహం ఏమీ లేదు.. అత్యధిక దుమ్ము ధూళితో, నిత్యం వందలాది టిప్పర్లు లారీలు కర్మాగారాలకు తిరుగుతుండడంతో ఆ దుమ్ము అంతా ఇంతా కాదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు..**

**పూర్తి వివరాల్లోకి వెళితే ...**

అనంతపురం జిల్లా దండిన హీరేహాళ్‌లో కూతవేటు దూరంలో ఉన్న కర్మాగారాలు హిర్దేహాల్ సమీపంలో ఉన్న పలుకర్మాగారాలు వలన ప్రజలు శ్వాస కోశ, వ్యాధులతో ఇప్పటికే బాధపడుతున్న ప్రాంతం అది.. కొందరు బడా బాబులు మండలానికి సమీపం లోనే మరో కర్మాగారం వెయ్యడానికి సిద్ధమై నోటిఫికేషన్ వచ్చేసింది... ఇందులో భాగంగానే సుమారు 140 ఎకరాలలో హిర్దేహాల్ ,పులకుర్తి, బొమ్మనాహల్ మండలంలో నేమకల్లు పంచాయతీలలో హైదరాబాదుకు సంబంధించిన ధనలక్ష్మి ఇండస్ట్రీస్ కర్మాగార ప్రైవేటు వ్యక్తులు భూ సేకరించుకున్నారు. కర్మా గారాలతో ప్రజలకే కాకుండా పశువులు కూడా కర్మ గారాల నుంచి విడుదలయ్యే కాలుష్యానికి బలి పశువులు కాక తప్పడం లేదు. పొల్యూషన్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మరో కర్మగారాన్ని మండల పరిధిలో వేయుటకు ప్రజలు సుముఖంగా లేరనే చెప్పవచ్చు. కొందరు బడాబాబులు వారు స్వార్థ ప్రయోజనాల కోసం మండలాన్ని తగలబెట్టే కార్యక్రమం జరుగుతోందని ప్రజల ఆరోగ్యాన్ని, అనారోగ్యంగా మారే కార్యక్రమం జరుగుతోందని పలువురు ప్రజా సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికే కర్మాగారాలలో విధులయ్యే కాలుష్యంతో ప్రజలు అష్టదిగ్బంధం లో, చిన్న వయసులోనే శ్వాసకోశ సమస్యలతో బాధపడుతు న్నారు.. కర్మగారాల యజమానులు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పంట నష్టపరిహారం చెల్లించడంలో పూర్తిగా విఫలమ య్యారని ఆరోపణంలో ఇప్పటికే వెల్లువెత్తుతున్నాయి. కర్మా గారాలు వేసే ముందు రైతులకు ఎకరాకు ప్రతి సంవత్సరం.రూ. 2000 ఇస్తామని చెప్పి ఇంతవరకూ ఇవ్వలేదని రైతులు ఆరోపిస్తున్నారు. నూతనంగా కర్మాగారంలో అయినా రైతులకు న్యాయం జరుగుతుందా లేదా అని వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. కర్మగారాల పక్కన ఉన్న పొలాలకు ఆ కాలుష్యంతో పూర్తిగా దెబ్బతిన్న పంటలను ఆదుకోవడంలో కూడా కర్మాగారాల యజమానలు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే ప్రజాభిప్రాయ సేకరణ ఉండడంతో ప్రజలు సుముఖంగా ఉన్నారా లేదనే వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది..



## పంట పొలాలతో నాశనం అవుతున్నాం

జయరాం రెడ్డి స్థానికుడు



మండలంలో కర్మాగారాల నుంచి వచ్చే శబ్ద కాలుష్యం, గాలి కాలుష్యం నుంచి చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతు న్నాం. ఇక్కడ ఫ్యాక్టరీలు వద్దు, ఆరోగ్యమే ముద్దు అంటూ స్థానికులు జయరాం రెడ్డి కర్మా గారాల యాజమానులకు విజ్ఞప్తి చేస్తున్నాడు. సంబంధిత అధికారులు గతంలో కర్మాగారాలు చేసిన వాగ్దానాలు రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వకపోగా, నూతన కర్మాగారంలో ఒరిగేది ఏమి అని ప్రజలు ప్రశ్నిస్తున్నా రు. ఈ ప్రాంతంలో నూతన ఫ్యాక్టరీలు వద్దు బాబు అంటూ హీరేహాళ్ మండల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## ఎస్పీ కళాశాలలో ఘనంగా జాతీయ గణాంకాల దినోత్సవం




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : దేశ నిర్మాణంలో, విధాన రూపకల్పనలో గణాంకాల ప్రాముఖ్యత ముఖ్య పాత్ర వహిస్తుందని యస్వీ డిగ్రీ , పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక యస్వీ డిగ్రీ , పిజి కళాశాలలో భారతదేశంలో ఆధునిక గణాంక వ్యవస్థల పితామహుడు ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహలనోబిస్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ గణాంకాల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పర్యావరణం ఆర్థిక ప్రణాళికలలో గణాంకాలు ప్రధాన అనువర్తన రంగాలను కనుగొనుటకు ఖచ్చితమైన డేటాను అందించడం ద్వారా, వారు విధాన రూపకర్తలకు నిర్ణయం తీసుకోవడంలో, పర్యవేక్షణ మూల్యాంకనంలో , అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో సహాయ పడుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ కృత్యాలను తిలకించి వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు , యువ నిపుణులను గణాంకాలు , డేటా సైన్స్‌ను తమ వృత్తిపరమైన కెరీర్‌లుగా స్వీకరించడానికి ప్రేరేపిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఏ.ఓ శ్రీనాథ్, గణాంక విభాగ అధ్యాపకులు ఎం.శివశంకర్, గణిత అధ్యాపకులు సి.రవికుమార్ ఇతర అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం..

### - పూర్తిగా కాలి పోయిన కియా సెల్టోస్ కారు
### - ప్రాణాపాయం నుంచి బయటపడ్డ కుటుంబం



నల్లమాడ, మేజర్ న్యూస్:సొంత గ్రామానికి వచ్చి తిరుగు ప్రయాణంలో పెను ప్రమాదం నుంచి బయట పడ్డ సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని చారుపల్లి రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన వెంకట శివారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి రెడ్డివారిపల్లి గ్రామానికి శనివారం రావడం జరిగిందు. గ్రామం నుంచి అనంతపురం వెళ్లడానికి ఆదివారం కారులో బయలుదేరి చారుపల్లి దాటగానే ఏపీ 39 ఎల్ ఎం 4541 కారులో నుంచి ముందు భాగాన ఒక్కసారిగా పొగలు రావడంతో అప్రమత్తమై కారులో నుంచి దిగడం జరిగిందని, దిగేలోపే కారు పూర్తి గా మంటలు వ్యాపించడంతో అందరూ ఒక్కసారిగా ఉలిక్కి పడి ప్రాణాపాయ స్థితి నుంచి కుటుంబ సభ్యులంతా బయట పడడంతో ఊపిరి పీలుచుకున్నారు. ఈ కారులో ఆడిటర్ వెంకట శివారెడ్డి, అతని భార్య అనిత ( హెచ్‌ఎం), వసుంధర , కేశవరెడ్డి ఉన్నట్లు తెలిపారు. సంఘటనా స్థలం నుంచి కదిరి ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి నట్లు తెలిపారు.

## చిదానంద హత్య కేసులో ఇద్దరి అరెస్టు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : 5 రోజుల క్రితం అనంతపురం నగరంలో జరిగిన హత్య కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపినట్టు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో డిఎస్పి మీడియా సమావేశంలో తెలియజేశారు ఈనెల 23న రాత్రి బళ్లారి బైపాస్ సర్కిల్లో హత్యకు గురైన చిదానంద కేసులో బంధువులపై అనుమానం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు ఐతే ఈ హత్య మరో కోణంలో జరిగినట్లు తెలిసింది. కానీ మద్యం మత్తులో జరిగిన గొడవే హత్యకు కారణమని పోలీసులు తేల్చారు. హత్య కేసులో అనంతపురం నగరానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఉన్నట్టు తన భార్య గురించి తప్పుగా మాట్లాడాడని చిదానందను హత్య చేసినట్టు లక్ష్మన్న ఒప్పుకున్నాడు. లక్ష్మన్నకు సహకరించిన వెంకటరెడ్డిని కూడా అరెస్ట్ చేసిన అనంతపురం నాల్గవ పట్టణ పోలీసులు రిమాండ్ కు తరలించారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం..!



గాండ్లపెంట, మేజర్ న్యూస్:మండలంలోని నల్లసానివారిపల్లి గ్రామ సమీపాన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ గత 6 నెలల క్రితం మరమ్మతులు నిర్వ హించి, దిమ్మె పైన ఏర్పాటు చేయకుండా కిందనే ఉంచేశారు. ఆదివారం గొర్రెలు ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వెళ్లడంతో షాక్ కొట్టి గాయాల పాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, గొర్రెల యజమానులు మాట్లాడుతూ ట్రాన్స్ ఫార్మర్ కిందనే ఉంచడంతో గొర్రెలకు షాక్ కొట్టిందని, అదే మనుషులకు షాక్ కొట్టి ఉంటే ప భాద్యులెవరని వాపోయారు. 6 నెలలుగా సంబంధి త విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేస్తున్న పట్టించు కోలేదని, విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం అంతా ఇంత కాదంటూ వాపో యారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సమస్యపైన చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# విద్యార్థులు లేక బోసిపోతున్న ప్రభుత్వ పాఠశాలలు

### - కిక్కిరిసిన విద్యార్థులతో వెలుగుతున్న ప్రైవేట్ పాఠశాలలు
### - బదిలీపై 44 మంది టీచర్లు వెళ్ళగా, ఎంటిఎస్ టీచర్లు 34 మంది వచ్చారు..



**అగళి మేజర్ న్యూస్:** అగళి మండలంలో మొత్తం 45 ప్రభుత్వ బడులు ఉండగా ఫౌండేషన్ స్కూలు ఐ. తోణ సన పల్లి, నందరాజన పల్లి పాఠశాలలు ఉన్నాయి. మధుడి ఇనగలూరు, అగళి, రాగే లింగనపల్లి,ఇరిగేపల్లి,పి. బ్యా డిగెర గ్రామాలలో మొత్తం 6 హైస్కూల్స్ ఉన్నాయి. ఇనగలూరు, మధుడి,ఆలూడి, నరసాంబోధి, అగలి, హనుమనపల్లి,ఇరిగేపల్లి పి. బ్యాడిగెర గ్రామాలలో మొత్తం 8 మోడల్ ప్రైమరీ స్కూలు లు ఉన్నాయి. అగళి మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 3139 మంది విద్యార్థులు చదువును అభ్యసిస్తున్నారు. కంబదపల్లి బేసిక్ ప్రైమరీ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు కేవలం ఒక్క విద్యార్థిని వర్షిని మాత్రమే చదువుతున్నది. ఎం గొల్ల హట్టి పాఠశాలలో 5 మంది విద్యార్థులు చదువుతుండగా, ఫౌండేషన్ స్కూల్ అయిన ఐ. తోణాసన పల్లిలో ముగ్గురు, నందరాజనపల్లి గ్రామంలో నలుగురు మాత్రమే చదువుతున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వందలాదిమంది అగళి మండలం నుంచి విద్యార్థులు వెళ్లి చదువుకుంటున్నారు ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫైడ్ టీచర్లతో నాణ్యమైన విద్యను బోధిస్తున్న ప్రస్తుతం తల్లిదండ్రులు చదువు అంటే ప్రైవేట్ స్కూల్లో చదివిస్తేనే తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయనే ధోరణిలో ఉన్నారు. దీంతో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి ఎక్కువ పాఠశాలలు మూతపడే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో తల్లికి వందనం, మధ్యాహ్న భోజనం యూనిఫారం దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్స్ లు, బ్యాగులు,షూస్,కంప్యూటర్ విద్యాబోధన, లైబ్రరీ,సైన్స్ ల్యాబ్ తదితర సౌకర్యాలను కల్పిస్తూ ఉంది. 3 కిలోమీటర్లు దాటి ప్రభుత్వ పాఠశాలలకు వెళితే రవాణా ఖర్చుల కింద నెలకు 600 రూపాయలు చొప్పున 10 నెలలకు 6000 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తున్నది. అదేవిధంగా ప్రతి ఏడాది మూడు దఫాలుగా విజ్ఞాన యాత్రలో భాగంగా ప్రతి విద్యార్థికి 1500 రూపాయలు చొప్పున ఖర్చు పెడుతూ రెండు రోజులు టూర్ కు తీసుకెళ్తూ 165 మంది విద్యార్థులను ఒకసారి బస్సులలో బెంగళూరులోని విశ్వేశ్వరయ్య మ్యూజియం, నెల్లూరులోని శ్రీహరికోట,కుప్పంలోని అగస్త్య ఫౌండేషన్ తదితర ప్రదేశాలకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను విజ్ఞాన యాత్రకు తీసుకెళుతున్నారు. ఇన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉచిత విద్యను పట్టించుకోని నిరుపేద ప్రజలు సౌకర్యాల లేమి ఉన్న ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతూ తమ పిల్లలను చేర్పిస్తున్నారు. ఇదే కొనసాగితే ప్రభుత్వ పాఠశాలలు మూతపడక తప్పదని అభిప్రాయాన్ని మండల ప్రజలు భావిస్తున్నారు.

## భగవద్గీత అనుబంధ గ్రంథాలపై ప్రచారం..



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : జూలై 10న గురు పౌర్ణమి దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ ఆచార్య ప్రబోధ నంద యోగేశ్వర్లు ఆశీస్సులతో ప్రయత్న సిద్ధాంత ప్రబోధ సేవా సమితి జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని దాదిరెడ్డిపల్లి, రామయ్యపేట, చౌడేపల్లి ,లింగాలవారిపల్లి, గొల్లవారి పల్లి, బలిజపల్లి గ్రామాలలో త్రైత్ర సిద్ధాంత భగవ ద్గీత అనుబంధ గ్రంథాల ప్రచార కార్యక్రమాన్ని అధ్యక్షుడు ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో దేవుడు మనిషిగా జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అనాలి. ఆషాడ మాసంలో చంద్రుడు గుండ్రంగా, పెద్దగా ఉండుటవలన గురుపౌర్ణమి నిర్ణ యించి, సాక్షాత్తు శ్రీ కృష్ణుడిని మాత్రమే జగద్గురువుగా భావించి గురుపూజ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత్ర సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక అధ్యక్షుడి, సభ్యులు ఆదినారాయణ, రంగప్ప, పవన్ ,గణేష్ యాదవ్, పద్మ తది తరులు పాల్గొన్నారు.

## ఎస్టీ సాధన కోసం ఉద్యమిస్తాం

### వాల్మీకి/ బోయ జేఏసీ నేతలు

**జేఏసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా బీఎస్ సురేంద్రబాబు నియామకం**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వాల్మీకుల ఎస్టీ సాధన కోసం ఉద్యమిస్తామని వాల్మీకి/బోయ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని జేఏసీ కార్యాలయంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా వాల్మీకి బీఎస్ సురేంద్రబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపల్లి అక్కులప్ప తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర గౌరవాధ్యక్షులు వాల్మీకి బీఎస్ సురేంద్రబాబు మాట్లాడుతూ.. వాల్మీకుల అభ్యున్నతి, అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఎస్టీ సాధన కోసం భారీ ఎత్తున బహిరంగ సభలు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకి/బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తామంటూ హామీలు ఇచ్చి ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో కర్నూలు, అనంతపురం, వైయస్సార్ కడప జిల్లాలో 70 శాతం వాల్మీకి/బోయలు ఉన్నారన్నారు. వాల్మీకి/బోయలను ఎస్టీ జాబితాలోకి పునరుద్ధరణ లక్ష్యంగా నూతనంగా ఏర్పడిన వాల్మీకి జాయింట్ యాక్షన్ కమిటీ పని చేస్తుందన్నారు. తన ఎన్నికకు సహకరించిన వాల్మీకి/బోయలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వాల్మీకి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్‌సీ అక్కులప్ప, మాజీ జెడ్పీటీసీ అంకె లక్ష్మన్న, కోగటం రవి, లక్ష్మీనారాయణ, పవన్ కుమార్, శంకర్ నారాయణ, భాగ్యరాజ్, పుట్టా నరేష్, కావలి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: పెన్షనర్స్ కు, వారి కుటుంబ సభ్యులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో యస్.వి.చలపతి మెమోరియల్ ట్రస్ట్ యస్. వి.హాస్పటల్ సౌజన్యంతో ఆదివారం జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవన్ లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. మానవత జిల్లా చైర్మన్ శీలా జయరామప్ప ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ప్రారంభిస్తూ...ఈ నెల 23తేదీ నుండి 28 తేదీ వరకు ఆరు రోజుల వ్యవధిలో 160 మంది పెన్షనర్స్, వారి కుటుంబ సభ్యులు నుంచి ఎస్వి హాస్పిటల్ వైద్య బృందం రక్త పరీక్షలు నిర్వహించారని, నేడు రక్త పరీక్షల ల్యాబ్ రిపోర్ట్ లతో పాటు వైద్యం అవసరమైన పెన్షనర్లకు తగిన చికిత్సలు కూడా అందించడం జరిగింది అన్నారు. ముఖ్య అతిథులు జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెద్దనగౌడ్ మాట్లాడుతూ పెన్షనర్స్, వారి కుటుంబ సభ్యులకు, సామాన్య ప్రజానీకానికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు శెట్టి ప్రసంగిస్తూ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించేందుకు అన్ని విధాల సహకరించిన మానవత వైద్య ఆరోగ్య డైరెక్టర్ డా.జగన్నాథ్ (ఆర్థో) కు, యస్.వి. హాస్పిటల్ ఎండీ బాలాజీ కి, డా. అభిషేక్, డా.సౌమ్య, డా.గౌతమ్, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానవత కో చైర్మన్ నరసింహ రెడ్డి, డైరెక్టర్స్ గంగిరెడ్డి, ప్రభాకర్, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారి ప్రకాష్ బాబు, సభ్యులు గోవిందరాజులు అనంతయ్య, రామ్మూర్తి, నాగరాజేశ్వరి పాల్గొన్నారు.



# రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల అభివృద్ధిపై విజ్ఞాపనలు

**-పలువురు మంత్రులను కలిసిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్**
**టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో మంత్రులను కలసిన సునీత, శ్రీరామ్**
**-మంత్రుల దృష్టికి హంద్రీనీవా, రోడ్లు, ఎంజేపీ పాఠశాల అంశాలు**
**-సానుకూలంగా స్పందించిన మంత్రులు**




**రాప్తాడు మేజర్ న్యూస్ :**రాప్తాడు, ధర్మవరం నియోజకర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ లో ఉన్న పనులకు సంబంధించి ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పలువురు మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం మంగళగిరి రాష్ట్ర టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో వారు పాల్గొన్నారు. మంత్రులు, ఎంపీలు, సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులతో కలసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ పలువురు మంత్రులను ప్రత్యేకంగా కలిసి తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలపై చర్చించారు. ననసకోట ఎంజేపి గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ కి సంబంధించిన అంశంపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సత్యసాయి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తో చర్చించారు. ఇప్పటికే ప్రభుత్వం జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ కు అమోదం తెలిపిందని.. అయితే ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. ప్రస్తుతం ఫైనాన్స్ విభాగంలో ఫైల్ పెండింగ్ లో ఉందన్నారు. దీనిపై వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి క్లియర్ చేస్తామని మంత్రులు హామీ ఇచ్చారు. హంద్రీనీవా లైనింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో చెరువులకు నీరందించే విషయంపై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని సునీత, శ్రీరామ్ కలిశారు. ప్రస్తుతం లైనింగ్ పనులు చేస్తున్న సందర్భంగా చెరువులకు నీరు విడుదల చేసేలా తూములు ఏర్పాటు చేస్తున్నారని.. కానీ ఇక్కడ ఒక్క అడుగు డయా పైపులు మాత్రమే వేస్తున్నారన్నారు. కానీ దీని వలన నీరు తక్కువగా వచ్చే అవకాశం ఉందని.. అందుకే ఒకటిన్నర అడుగు లేదా 2అడుగుల డయా పైపులు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రామానాయుడు హామీ ఇచ్చారు. మరోవైపు ఆర్.అండ్.బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసి అనంతపురం-తగరకుంట రోడ్డుకు సంబంధించిన పనుల గురించి చర్చించారు. ఈ మార్గంలో 25.8కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం కోసం 65.10కోట్ల రూపాయలు మంజూరు కాగా వైసీపీ ప్రభుత్వంలో కొంతవరకు మాత్రమే పనులుచేసి పూర్తి చేయకుండా నిలిపివేశారన్నారు. ఈ రోడ్డు సరిగా లేక ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియ జేశారు. దీనిపై మంత్రి జనార్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వెంటనే అధికారులతో చర్చించి పనులు పూర్తి చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే ధర్మవరం నియోజకవర్గంలో పలు పనులకు సంబంధించి కూడా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ మంత్రులకు పలు విజ్ఞప్తులు చేశారు.

# ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా జాయింట్ సెక్రటరీగా శ్రావణ్ కుమార్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఎన్ హెచ్ ఆర్ సి సత్య సాయి జిల్లా జాయింట్ సెకరట్రీగా గోరంట్ల పట్టణానికి చెందిన గొడ్డెన్ల శ్రావణ్ కుమార్ అధికారికంగా ఎన్నికైనట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ పి. సంపత్ కుమార్ తెలిపారు. ఈ పదవి రావడానికి సహకరించిన ఎపి రాష్ట్ర జాయింట్ సేకరటరీ టి లవ కుమార్ కి శ్రావణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంజుల ఉమెన్ వెల్ఫేర్ చారిటేబుల్ ట్రస్ట్ గోరంట్ల వద్ద గల చింత మాని పల్లి వద్ద వున్న అనాథ ఆశ్రమం లో ఆదివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సంపంగి గోవర్ధన్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ట్రస్ట్ అధ్యక్షులు మంజుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం, బహుజన ప్రజల సంక్షేమం కోసం, ప్రజా ప్రాథమిక హక్కుల పరి రక్షణ కోసం నిర్విరామంగా తన వంతు కృషి చేస్తానని, తన పదవికి సంపూర్ణ న్యాయం చేస్తానని శ్రావణ్ కుమార్ తెలిపారు. అనంతపురం శ్రావణ్ కుమార్ కి శ్రేయోభిలాషులకు దుస్సాలువా, పూలమాలలతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత ఎన్ హెచ్ ఆర్ సి సత్య సాయి జిల్లా జాయింట్ సెకరటరీ శ్రావణ్ కుమార్, ట్రస్ట్ అధ్యక్షులు మంజుల, ట్రస్ట్ ప్రచార కార్యదర్శి సంపంగి గోవర్ధన్, అమడగూరు గాయత్రి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి యశ్వితను కదిరికి తీసుకొచ్చిన పోలీసులు




**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ మండ లంలోని మరువతాం డకు చెందిన రవీంద్ర నాయక్, శ్రీవాణి దంపతులకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె సంతానం. మూడు సంవత్సరాల చిన్నారి యశ్విత అను, నెలన్నర క్రితం కేరళలో విక్రయించారు. చిన్నారి తండ్రి రవీంద్ర నాయక్ తో చిన్నాన్న రామచంద్రనాయక్ ఘర్షణ పడి ఈనెల 26న పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి ఆదివా రం వెల్లడించారు. రవీంద్ర నాయక్ ను పోలీసులు విచారించగా చిన్నారి యశ్విత కేరళలోని రాజేష్ స్వాతి అనే దంపతుల వద్ద ఉన్నట్లు తెలిపారు అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీస్ బృందం కేరళకు పంపి చిన్నారిని సురక్షితంగా కదిరి పట్టణానికి తీసుకురావడం జరిగిందన్నారు. సోమవారం అనంతపురం జిల్లా బాల సంక్షేమ కమిటీ ముందు చిన్నారిని హాజరు పరిచి కమిటీ ఆదేశాల మేరకు అవసరమైన న్యాయపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నారిని అమ్మకానికి సంబంధించి పూర్తి వివరాలు, ఇందులో పాల్గొన్న వారిపై దర్యాప్తు కొనసాగుతుందని డిఎస్పీ తెలియజేశారు. కదిరి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో బాల బాలికల అక్రమ రవాణా, అమ్మకాలు, అనుమానాస్పద సంఘటనలు జరుగుతుంటే తమ సమాచారం ఇవ్వాలని డీఎస్పీ ప్రజలను కోరారు. ఈ సమావేశంలో కదిరి రూరల్ అప్డేట్ సిఐ నిరంజన్ రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

## నీటిసంపులో పడి బాలుడి మృతి




**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని గీతానగర్ లో ఓ బాలుడు నీటి సంపులో పడి మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. వన్ టౌన్ పోలీసు లు తెలిపిన వివరాల మేర కు...గీతానగర్ కు చెందిన అజయ్, లక్ష్మీ దంపతుల కుమారుడు వెంకటకనిష్క్ (3) ఇంటి వద్ద ఆడుకుంటుండేవాడు. అయితే తల్లి ఇంటిలో పనులు చేసుకుంటుండగా బాలుడు ఆడు కుంటు ఇంటి ఆవరణంలో ఉన్న నీటిసంపులోకి ప్రమా దవ శాత్తు పడి మునిగిపోయి మృతిచెందాడు. గమనిం చి తల్లిదండ్రులు బాలుడును ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్టు నిర్ధా రించారు. బాలుడు మృతిని తట్టుకోలేక తల్లిదండ్రులు, బంధువులు బోరు విలపించారు. వారు రోదిస్తున్న తీరును చూసి అక్కడున్న పలువురిని కంటతడి పెట్టించింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బాలుడి తండ్రి అజయ్ ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.

## స్పందన ఆసుపత్రిలో ఉచిత వైద్యశిబిరాలకు స్పందన



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని స్పందన ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన గర్భకోశ వ్యాధులు, సంతాన వైద్య శిబిరం, ఊపిరి తిత్తుల వైద్యశిబిరాలకు విశేష స్పందన లభించింది. స్పందన ఆసుపత్రిలో గర్భకోశ వ్యాధికి గైనకాలజిస్టు సోనియా ఉచితంగా పరీక్షించి అవసరమైన వారికి స్కానింగ్, మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఉచిత సంతాన సాఫల్య వైద్యశిబిరంలో డాక్టర్ లావణ్య సంతానం కానీ దంపతులను పరీక్షించి అవసరమైన వారికి స్కానింగ్ నిర్వహించి సలహాలు అందించారు. అదేవిధంగా ఉచిత ఊపరితిత్తుల, చాతి జబ్బుల వైద్యశిబిరంలో డాక్టర్ పూర్ణచంద్ర పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అవసరమైన వారికి 50శాతంరాయితీ ఇచ్చారు. మొత్తం ఈ మూడు వైద్యశిబిరంలో 157 మందికి పరీక్షలు నిర్వహించారు

## కన్నతల్లిని..చదువుకున్న బడిని మరువరాదు

**-ధర్మవరంలో అపూర్వ కలయిక**



**ధర్మవరం మేజర్ న్యూస్:** కన్నతల్లిని...చదువుకున్న బడిని ఎన్నటికీ మరువరాదని నాటి గురువులు పేర్కొన్నారు. ధర్మవరంలోని కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 1997-2002 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఒక చోట కలిశారు. ఒకరినొకరు యోగ క్షమాలను అడిగితెలుసుకుంటూ నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కలిసిమెలసి ఆనందంగా గడిపారు. నాటి గురువులునేర్పిన విద్యాబుద్ధులు గుర్తుకు తెచ్చుకుని ప్రస్తుత సమాజంలో ఓ స్థాయిలో జీవిస్తూండటం గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి కంప్యూటర్, బ్లూటూత్ స్పీకర్, మైకు పూర్వవిద్యార్థులు అందించారు.భవిష్యత్తులో పాఠశాలకు సహాయసహకారాలు తమ వంతు అందిస్తామని పూర్వవిద్యార్థులు తెలియజేశారు.

## ఘనంగా వేములపాటి జగదీశ్వర్ రెడ్డి పుట్టినరోజు

**ఆర్థిటి పిల్లలకు అన్నదానం, ఆర్థిక సహాయం**




**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నలబోయినవల్లి గ్రామానికి చెందిన వేములపాటి జగదీశ్వర్ రెడ్డి తన పుట్టినరోజును పురస్కరించుకుని బత్తలపల్లిలోని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ లో ఉన్న బుద్ధి మాంద్య, వికలాంగ, అనాధ పిల్లలతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆ పిల్లల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.జగదీశ్వర్ రెడ్డి పిల్లల మధ్య కేక్ కట్ చేసి, వారికి బిస్కెట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం, ఆ పిల్లల భవిష్యత్ అవసరాల నిమిత్తం ?25,000 విలువైన చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల ముఖాల్లో చిరునవ్వులు వికసించాయి. జగదీశ్వర్ రెడ్డి చేసిన ఈ మంచి పనిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి పురుషోత్తం చౌదరి, తాళ్లూరి సతీష్, అక్కిం ప్రతాప్, నెట్టెం అశోక్, బోయపాటి అప్ప స్వామి, చిన్న యాదవ్, జంపుల అన్వేష్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, వినయ్, రఫీ, సతీష్, రాఘవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ చిరు వ్యాపారులకు ఎంతో ఉపయోగకరం

**-రెడ్డిపల్లి వెంకటరమణ బార్బర్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ చిన్న వ్యాపారస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని రెడ్డి పల్లి వెంకటరమణ (బార్బర్) సంతోషాన్ని వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ.... భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ చిరు వ్యాపారస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని ఈ పథకాన్ని నేను ఉపయోగించుకున్నానని నాకు ప్రభుత్వం వారు శిక్షణ ఇచ్చి ఆర్థిక చేయూతనిచ్చారని పీఎం విశ్వకర్మ పథకం మాలాంటి వారికి ఎంతో ఉపయోగకరమని ఈ సందర్భంగా వెంకటరమణ తెలియజేశారు. ఇలాంటి పథకాలను చిరు వ్యాపారులు ఉపయోగించుకొని, తమ కుటుంబాలకు ఆర్థికంగా ఉపయోగపడతాయని తెలియజేశారు.

## ఆశా కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్త పోస్టులకు ఆదేశాల మేరకు ఈ ఖాళీలను భర్తీ చేయ నున్నట్లు అందు కోసం దరఖాస్తు చేసుకోవాలని రెడ్డిపల్లి ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ దీప్తి ఓ ప్రకటనలో తెలిపారు. రెడ్డిపల్లి పి.హెచ్.సి పరిధిలోని నేరాలవంకతాండ, ఎర్ర వంక పల్లి గ్రామాలకు సంబంధించిన ఆశా కార్యకర్తల పోస్టులు జూలై 4వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవా లని తెలిపారు. మరిన్ని వివరాల కోసం రెడ్డిపల్లి పీ.హెచ్.సి వైద్య అధికారిని సంప్రదించాలని తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయండి

అమరాపురం మేజర్ న్యూస్ జూన్ 29: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల దళితవాడలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మరియు రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సురేష్ రుద్రపోగు వారి ఆదేశాల మేరకు జులై 7 న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండావిష్కరణ కు మండల పరిధిలోని చిట్టనడుకు మరియు కాచికుంట గ్రామాలలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పలక ఆంజనేయులు తోటి నాయకులతో కలిసి స్థల పరిశీలన నిర్వహించారు. అలానే మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ శృతి వనం నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు గంగాధర్, ఎం ఈ ఎఫ్ కదిరి అధ్యక్షులు నాగరాజు, ఎమ్మార్పీఎస్ కదిరి నియోజకవర్గం అధ్యక్షులు విశ్వనాథ్, తాలూకా ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల ఉపాధ్యక్షులు శివరం మంజునాథ్, కార్యదర్శి మల్లేష్ వర్మ, సురేష్, నితిన్, శశి కుమార్ పాల్గొన్నారు.

## పలువురు వైసిపి నాయకులు టిడిపిలో చేరిక



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెదేపా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఆదివారం మెలవాయి గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు వైసిపి పార్టీని వీడి తేదే పాలో చేరారు. పార్టీలోకి చేరిన నాయకులకు గుండు మల తిప్పేస్వామి పసుపు కండు వా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నారాయణ, గౌడ,రామకృష్ణ డీలర్ మల్లికార్జున, డీలర్ జి రంగనాథ్,సోమశేఖర్ రెడ్డి ,సోము ,గోవిందరాజులు ఫీల్డ్ అసిస్టెంట్ జి మంజునాథ్ ,నాగరాజు, రాజశేఖర్ ఫీల్డ్ అసిస్టెంట్ హరినాథ్ రెడ్డి,శ్రీరామ్ రెడ్డి, రంగస్వామి, పవన్, గంగరాజు, తిమ్మయ్య, రంగనాథ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం



గాండ్లపెంట, మేజర్ న్యూస్ : మండలం లోని వలసవాండ్లపల్లికి చెందిన వల్లేపు నాగార్జున ఇటీవల మృతి చెందాడు. మృతుడితో పాటు 2006-07 పదవ తరగతి చెందిన పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులకు 35000 ఆర్థిక సాయంను ఆదివారం అందజేశారు. పై మొత్తాన్ని మృ తుడి తల్లి వల్లెపు రమాదేవికి అందజేసినట్లు సహా విద్యార్థులు మెహరీన్, నిరంజన్, అనిల్, సాయి కుమార్ రెడ్డి, రాజారెడ్డి, ఆంజనేయులు నాయక్, రామ్మోహన్, రంగా రెడ్డి, కేశవరెడ్డి తెలిపారు. మృతుడికి తల్లితో పాటు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## రెడ్ క్రాస్ ఐ బ్యాంకుకు నేత్రదానం

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు సత్రశాల సాయిరాం ప్రభాకర్ గుండె పోటుతో ఆదివారం మృతి చెందారు. మృతుడి కోరిక మేరకు కుటుంబ సభ్యులు మృతుడి రెండు కళ్ళ ను అనంతపురం రెడ్ క్రాస్ సొసైటీ ఐ బ్యాంకు కు దానం చేసినట్లు భార్య సత్రశాల పద్మ తెలిపారు. సత్రశాల సాయిరాం ప్రభాకర్ కదిరి పట్టణంలో ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం కొరకు అహర్నిశలు కృషి చేశారని, లక్షల రూపాయలు విరాళాలు సేకరించి ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల అభివృద్ధి కోసం తోడ్పడిన ట్లు పలువురు పేర్కొ న్నారు. నేత్రదానం గొప్ప దాతృత్వముగా కొనియాడుతూ, ఆయన చేసిన సేవలను ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా నివాళులర్పించారు.



## ఘనంగా శ్రీ స్వయంబేశ్వర స్వామి మండల పూజ కార్యక్రమం

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు గ్రామానికి కూత వేట దూరం లో చెరువు కట్ట కింద వెలసినటువంటి శ్రీ స్వయంబేశ్వర దేవాలయం. ఈ ఆలయం చరిత్ర దాదాపుగా 500 సంవత్సరాల క్రితం ఒక మదుగిరే పల్లి గ్రామంలో ఒక రైతుకు మంద ఆవు లు ఉన్నాయి. ఆవులు మేపడానికి కాపరి ఆవులు ప్రతిరోజు మేతకు తోలుకొని పోతూ ఉండేవాడు. ఒకరోజు మందలో నుండి ఒక ఆవు తప్పిపోయిన చెరువు కట్ట కింద గుట్టలో పుట్ట ఉండేది. ఆ పుట్ట దగ్గరకు ఆవు పోయే నిలబడేది. ఆ పుట్ట మీద నిలబడినప్పుడు ఆవు పొదుగు లో నుంచి పాలు అవంతటవే పుట్టలోకి కారేవని, ప్రతిరోజు ఇలా జరుగుతుండడంతో ఆ యజమాని ఆవుల కాపరి వారిని ప్రశ్నించారు. ఆవు పొదుగులో పాలు లేవు పాలు ఎక్కడ పోతున్నాయి అని కాపరిని ప్రశ్నించాడు. ఆ ఆవుల కాపరి నాకు తెలియదు అంటూ.. సమాధానం ఇచ్చాడు. ఒకరోజు ఆవుల కాపరి, ఆ యజమాని ఇద్దరు ఆవులు మంద తోలుకొని వచ్చి ఆ గుట్ట దగ్గర వదిలారు. అక్కడ ఆవులన్నీ మే త మేస్తూ ఉండగా ఆ మందలో నుంచి ఒక ఆవు తప్పిపోయింది. వెంటనే దాన్ని వెతు క్కుంటూ వెళ్లిన ఆ యజమాని, ఆవుల కాపరి పుట్ట దగ్గర నిలబడినటువంటి ఆవు అందులో నుంచి కారుతున్న పాలు యజమానికి, కాపరి కంటపడింది. వెంటనే ఆవుల కాపరి ఆ పుట్టను తవ్వి చూడగా ఆ పుట్టలో స్వయంబేశ్వర స్వామి దర్శనమిచ్చారు. అప్పటి నుంచి అక్కడ పూజా కార్యక్రమాలు గ్రామాల వాసులు స్వామివారికి పూజలు చేయడం ప్రారంభించారు. చిన్నగా చుట్టూ బండరాల నిలబట్టి పూజా కార్య క్రమం నిర్వహించే వారు. మండల కేంద్రంలోని కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు కార్తీక మాసంలో పెద్ద ఎత్తున దేవాలయం దగ్గరకు వచ్చి పూజా కార్య క్రమం నిర్వహించి కోరికలు తీర్చుకుంటున్నారు. భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారమే శ్రీ





స్వయంబేశ్వర స్వామి. భక్తులు కోరికలు తీరుస్తాడనే భక్తుల నమ్మకం. పురాతన దేవాలయంను తొలగించి నూతన దేవాలయాన్ని జీర్ణోద్ధారణ రాతి దేవాలయమును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నూతన దేవాలయంలో మే నెల 9,10,11 తేదీలలో ప్రారంభోత్స వంతో పాటు దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి 41 రోజులు ఆయన సందర్భంగా ఆదివారం మండల పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు స్వయంబేశ్వర స్వామికి ఉదయం నుండి అభిషేకం, పూజ కార్యక్రమాలు, హెూమాలు బిల్వార్చనలు, మహా మంగళ హారతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారి దర్శనానికి చిల మత్తూరు మండల కేంద్రంలోని ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల వారు కూడా అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి మండల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు దేవాలయ కమిటీ తరఫున భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో ఉండాలి : సీఐ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు సొమ్ము కాజేయడానికి వివిధ రూపాల్లో చేసే మోసాలకు, అసాంఘిక కార్యకలాపాలకు గురికాకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ సంయమనం పాటించి అప్రమత్తతతో మెలగాలని సిఐ శివరాముడు పేర్కొ న్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం మండల పరిధిలోని నాగల గుబ్బల గ్రామంలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని సిఐ శివ రాముడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు అనుమానాస్పద ప్రదేశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలకు లోను కాకుండా, ఘర్షణలకు దాడులకు పాల్ప డకుండా గ్రామంలో అందరూ శాంతి సామరస్యాలతో మెలగాలని, ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు అనుమాన స్పదంగా సంచరిస్తున్న అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందిన పోలీసులకు తెలియజేయాల న్నారు. ఏదేని ఆపద సంభవించిన తక్షణ సాయం పొందడానికి ప్రభుత్వం డయల్ 100 ఏర్పాటు చేసిందని తక్షణ సాయం కోసం బాధితులు డయల్ 100కు ఫిర్యాదు చేయాలన్నారు. మహిళల పట్ల



అసభ్యంగా ప్రవర్తిం చిన, గృహహింసకు పాల్పడిన, అక్రమ తరలింపుకు ప్రయత్నించిన, మహిళలపై దాడులు చేసిన, చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు, శాంతి భద్రతలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కఠినంగా శిక్షిస్తామన్నారు. ప్రభుత్వ నిషేధిత సారా తయారీ, తరలింపు, విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ పట్టణ సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శుభ కార్యక్రమానికి హాజరైన వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ ఈరలక్కప్ప, మాజీ జెడ్పిటిసి జిబి శివకుమార్

గుడిబండ మేజర్ న్యూస్: మండల పరిధిలోని చిగుతుర్పి సర్పంచ్ హనుమంతరాయప్ప కూతురు శ్రీమంతం కార్యక్రమం ఆదివారం తమ స్వగ్రామంలో నిర్వహించారు. ఈ శుభ కార్యక్ర మానికి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప హాజరయ్యారు. తొలుతగా తమ ఆహ్వానం మన్నించి శుభ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు సర్పంచ్ హనుమంత రాయప్ప శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మాజీ జడ్పీటీసీ జిబి శివకుమార్, వైస్సార్సీపీ నాయకులు గుడద్దహల్లి నాగరాజు,, రంగనాథ్, అశోక్, మాజీ డీలర్ నాగరాజు, జగదీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

హిందూపురం మేజర్ న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా లేబర్ నాలుగు కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9 వ తారీఖున తూమకుంట పారిశ్రామిక వాడలో నిర్వహించబోయే ర్యాలీలో అందరూ పాల్గొనాలని పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విప్రో, రోల్ వెల్, పవర్ గేర్ కార్మిక సంఘాల నాయకులు వీరబాబు, సత్యనారాయణ, హరీష్ రెడ్డి, తిప్పే స్వామి, చిన్నపయ్య, హనుమంతరాయుడు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల హక్కులను కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం

## - హర్యానాలో జరిగే సదస్సుకు వైయస్సార్సీపి మేయర్లు, చైర్మన్లు లేకుండా కుట్ర

## - అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థలు, ప్రజాప్రతినిధుల హక్కులను కాలరాస్తుందని అనంతపురం మేయర్ మహమ్మద్ వసీమ్ ద్వజమెత్తారు. ఆదివారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జులై 3, 4 తేదీల్లో హర్యానాలోని గురుగ్రామ్‌లో "రాజ్యాంగ ప్రజాస్వామ్యం జాతి నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర " అనే అంశం మీద రెండు రోజులపాటు జాతీయ సదస్సు కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలోని మేయర్లు,చైర్మన్లు, డిప్యూటీ మేయర్లు, డిప్యూటీ చైర్మన్లు కు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వము నిర్ణయిస్తేచంద్రబాబు సర్కార్ మాత్రం వైయస్సార్సీపీ మేయర్లు, డిప్యూటీ మేయర్లు,డిప్యూటీ చైర్మన్లు కు అవకాశం ఇవ్వకుండా కూటమి ప్రభుత్వంకు చెందిన వారికి మాత్రమే ఇవ్వడం దారుణం అన్నారు.వైఎస్సార్ సీపీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లను పక్కనపెట్టడంపై అనంతపురం మేయర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన ఏకపక్షంగా ఉంది అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏమి కావాలని ప్రశ్నించారు. నలభై ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు కు ప్రతిపక్ష పార్టీ లకు చెందిన ప్రజాప్రతినిధులను గౌరవించటం తెలియలేదా? అని మేయర్ నిలదీశారు.కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది అనడానికి ఇంతకంటే ఇంకా ఏమి నిదర్శనం కావాలన్నారు. రాజ్యాంగపరంగా మాకు కల్పించిన మా హక్కులను కాలరాస్తోంది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి విజయవాడ, అనంతపురం, కడప, తిరుపతి మేయర్లకు ఆహ్వానం అందక పోవడం దురదృష్టకరం అన్నారు.చంద్రబాబు ఏకపక్ష విధానాలపై కేంద్రం స్పందించాలి అని ఆయన డిమాండ్ చేశారు. వైఎస్సార్ సీపీ కి చెందిన మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు అంతర్జాతీయ గుర్తింపు ఉంది అని ఓసారి కూటమి ప్రభుత్వం పరిశీలించుకోవాలన్నారు. గతంలోనే తాను రష్యా, ఇరాన్లలో జరిగిన సెమినార్లకు వెళ్లొచ్చా అన్నారు. అదేవిధంగా ఇటీవల కేంద్ర




ప్రభుత్వం నుంచి బ్రెజిల్ సదస్సు కు కూడా నాకు ఆహ్వానం వచ్చిందన్నారు . రాజకీయ ముఖ్యం కాదని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా నగరాలు, పట్టణాలు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయి అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి కక్ష సాధింపు చర్యలు, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను అన్నింటిని ప్రజలందరూ చూస్తున్నారని ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## సుపరి పాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



శింగనమల,మేజర్ న్యూస్ : సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమంపై ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో జరుగుతున్న విస్తృతస్థాయి సమావేశంలో శింగనమల ఏమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు.రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు,ప్రజా ప్రతినిధులతో కలిసి సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరమని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారం రోజే ఫించన్లను పెంచారని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం పింఛన్ల డబ్బు పెంపుకు 5 ఏండ్లు తీసుకుంటే, కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం తల్లికివందనం కింద తల్లికి ఎంతమంది పిల్లలు ఉంటే అందరికి ఆర్థిక సహాయం అందించిందని తెలిపారు.కూటమి ప్రభుత్వంలో పింఛన్ తీసుకుంటున్న వ్యక్తి మృతి చెందితే మరుసటి నెలలోనే మృతుడి భార్య కు వితంతు పింఛన్ మంజూరు చేస్తోందని అన్నారు.సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు అడుగులు వేసే విధంగా సుపరిపాలన సాగిస్తున్నారని తెలియజేశారు.



## జిల్లా జైలు సూపరింటెండెంట్ రెహమాన్ పదవీ విరమణ

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:జిల్లా జైలు సూపరిండెంట్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత రెహమాన్( సర్దార్) పదవి విరమణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు జిల్లా జడ్జిలు, జైళ్ల శాఖ రిటైర్డ్ డిఐజి జై వర్ధన్, జిల్లా లో ఉన్న జైల్ల అధికారులు, రిటైర్డ్ అధికారులు, మిత్రులు శ్రేయోభిలాషులు, సహచరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రెహమాన్ చేసిన సేవలను కొనియాడారు. జిల్లా జైలు సూపర్ ఇండెంట్ రెహమాన్, ఆయన సతీమణి హసీనా సహకారంతోనే క్రమశిక్షణ గల అధికారిగా కూడా సక్సెస్ అయ్యా రని వక్తలు కొనియాడారు. కార్యక్రమం అనంతరం రెహమాన్ దంపతులకు పూల మాలలతో శాలువాలతో సత్కరించి ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా జైలు, ఇతర జైల అధికారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి, కంబదూరు



## డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

### నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: బుక్కపట్నం మండలంలోని కొత్తకోట పరిసర ప్రాంతాల లో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ పర్యవేక్షణలో బుక్కపట్నం ఎస్ఐ కృష్ణమూర్తి నిర్మానుషమైన ప్రదేశాల పై పోలీస్ సిబ్బంది ఈరోజు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టా రు. బహిరంగంగా మద్యం సేవించడం , గ్యాంబ్లింగ్ ,అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు,గంజాయి వినియోగించిన వారిపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిగా పెట్టే విధంగా శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న శ్రీకారం చుట్టారు. అడవి ప్రాంతంలో పరిసరాల నిర్మాణస్యమైన ప్రాంతాల తో పాటుగా ఆయా పరిసర ప్రదేశాలలో, తోటలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం,గంజాయి వినియోగం,పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ,ఇతర నేరాలు జరగకుండా డ్రోన్ కెమెరాల తో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.

## డ్రగ్స్ అనర్థాలపై అవగాహన పెంచుకోవాలి : ఎస్ఐ

శింగనమల,మేజర్ న్యూస్ : ప్రస్తుత పరిస్థితులలో డ్రగ్స్ సమస్య సమాజాన్ని పట్టి పీడిస్తోందని ఈ వ్యసనాన్ని పారదోలాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వ్యసనాల



బారినపడుతున్న వారు తమ అమూల్యమైన ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా వారి కుటుంబాలను సమస్యలలోకి నెట్టేస్తున్నారని తెలిపారు.డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. మండలంలో ఎక్కడైనా గంజాయి అక్రమ రవాణా, సాగు, విక్రయాలు, వినియోగం గురించి ఏమైనా సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని సూచించారు.

## ఎంపీకి పుంగనూరు జాతి గోమాతను బహుకరించిన మిట్టా వంశీకృష్ణ

కదిరి, మెజర్ న్యూస్ : బీజేపీ యువమోర్చా జాతీయ అధ్యక్షుడు, బెంగళూరు సౌత్ ఎంపీ తేజస్వి సూర్య కు ఆదివారం బెంగళూరు నందు ఆంధ్రప్రదేశ్ యువ మోర్చా అధ్యక్షులు మిట్టా వంశీకృష్ణ పుంగనూరు జాతి ఆవు దూడను బహుకరించారు. భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వం, గోమాత ఆశీర్వాదానికి ప్రతీకగా ఎంపీ కి బహుకరించడం జరిగిందని వంశీకృష్ణ వివరించారు.





## పాతిక ఏళ్ల తర్వాత విద్యార్థుల అపూర్వ కలయిక

### గురువులకు ఘనంగా సన్మానం

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:పూర్వపు విద్యార్థులు 25 ఏళ్లు తరువాత అపూర్వ కలయికతో ఎంతో అనుభూతి పొందారు. ఆదివారం స్థానిక సాయి ఆరామం వేదికగా విద్యార్థులు కలుసుకొని ఆనందాన్ని పంచుకున్నారు. శ్రీమతి ఈశ్వరమ్మ పాఠశాల లో 1999-2000 సంవత్సర పదవ తరగతి చదివిన విద్యార్థిని,విద్యార్థులు కలుసుకొని వారి జ్ఞాపకాలు ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. మొదట జీవితంలో స్థిరపడిన వ్యాపారవేత్తలు, బిల్డర్లు, ఉన్నత అధికారులుగా ఉన్న వారందరూ తమ వ్యాపకాలు గురించి ఒక్కొక్కరు వేదికపై పంచుకున్నారు. ఆనాటి బ్యాచ్ విద్యార్థులు ఒకరికొకరు ఆప్యాయంగా ఆనందంగా పలకరించుకొని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తాము ఈ స్థాయికి కారుకులైన ఆనాటి తమ గురువులను ఆ విద్యార్థులు శాలువాలు, పూలమాలలు కిరీటాలతో ఘనంగా సన్మానించి తమ గురుభక్తిని చాటుకున్నారు. నాటి ఉపాధ్యాయులు మల్లికార్జున, సత్యనారాయణ, మురళీమోహన్, దేవేంద్ర గుప్త, క్రిష్టప్ప, సులోచన, బసోబి తదితరులు తాము తీర్చిదిద్దిన విద్యార్థులు నేడు ఎందరో ఉన్నత ఉద్యోగులు డాక్టర్, టీచర్, పోలీస్, రిపోర్టర్, బిల్డర్లుగా, రాజకీయ నాయకులుగా ఎదిగినందుకు వారు పరమానంద భరితులయ్యారు. అపూర్వ కలయికలో పాల్గొన్న ఆనాటి ప్రతి విద్యార్థికి ఇదొక మధుర స్మృతిగా తీపి గుర్తుగా అనుభూతి చెందే విధంగా మెమొంటోలను నాటి ఉపాధ్యాయులు చేత విద్యార్థులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆనాటి విద్యార్థులు అనే మొక్కలు జీవితంలో బాగా ఎదిగినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ, ఇలాగే మరింత ఎత్తుకు ఎదిగి భార్య పిల్లలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.

## నల్లమాడలో క్షుద్ర పూజల కలకలం



నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడ గ్రామానికి చెందిన షేక్ షాకీర్ భాష ఇంటి వాకిలి ముందు క్షుద్రపూజలు చేసినట్లు ఇంటి యజమాని తెలిపారు. షాకీర్ తెలిపిన వివరాల మేరకు.. షాకీర్ మామిడి తోటలోకి వెళ్లగా భార్య కదిరికి పుట్టింటికి వెళ్లడం జరిగిందని, ఈ సమయంలోనే శనివారం రాత్రి గేటుకున్న తాళాలు పగులగొట్టి ఇంటి వాకిలి వద్ద నిమ్మకాయలు, ఆకులు, ముగ్గు పొడి, కుంకాలు క్షుద్ర పూజలు నిర్వహించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్షుద్ర పూజలు చేయడం పట్ల కుటుంబ సభ్యులందరూ భయభ్రాంతులకు గురయ్యారు. ఈ సంఘటన పాల్పడిన వారిని గుర్తించి చర్యలు చేపట్టాలని వారు పోలీసులను కోరారు. పోలీసులు విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సిపిఎం ఆధ్వర్యంలో ఐ మిత్రా విజన్ సెంటర్ సౌజన్యంతో శ్రీశ్రీ నగర్ లో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఐ మిత్ర విజన్ సెంటర్, శ్రీశ్రీ నగర్ లో నిర్వహించిన ఐ క్యాంపునకు సిపిఎం నగర కార్యదర్శి వి రామిరెడ్డి, హాయ్ మిత్ర విజన్ సెంటర్ వ్యవస్థాపకాలు పులిపాటి గోపాల్, ఐ మిత్ర విజన్ సెంటర్, కో ఆర్డినేటర్ నాగరాజు తదితరులు హాజరై ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో వచ్చిన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి శుక్లాలు అవసరమైన వారు పదిమందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామని ఐ మిత్ర విజన్ సెంటర్ నిర్వాహకులు అన్నారు. మనిషికి కంటి చూపు ఎంతో అవసరమని, ఆరోగ్యంతో పాటు కళ్ళ సంరక్షణకు ఆకుకూరలు, కూరగాయలు తినాలని, యోగ, వ్యాయామం ఎంతో అవసరమని తెలిపారు. ప్రజలకు ఉపయోగకరమైన ఈ వైద్య శిబిరం నిర్వహించేందుకు సిపిఎం ముందుకు రావడంతో తాము వైద్య శిబిరం నిర్వహించామని చంద్రముగా సిపిఎం పార్టీ నాయకులకు కాలనీవాసులకు ధన్యవాదాలు తెలిపారు. సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ ఐమిత్ర విజన్ సెంటర్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శ్రీశ్రీ నగర్ శాఖ కార్యదర్శి వలి, నగర కార్యవర్గ సభ్యులు ప్రకాష్, నగర కమిటీ సభ్యులు బాలకృష్ణ, జీవా పాల్గొన్నారు.



# ఆ నేతకు మండల కన్వీనర్ పదవి దక్కేనా.?

### బీసీ నాయకుడుగా పార్టీలో సముచిత స్థానం కల్పించేరా?





**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** బీసీ నాయకుడుగా, వాల్మీకి ముద్దుబిడ్డగా, రాయదుర్గం నియోజకవర్గంలో, క్రమశిక్షణ నాయకు డిగా, రెండు మార్లు ఎంపీటీసీ సభ్యుడుగా, గత తెదప ప్రభుత్వంలో వైస్ ఎంపీపీగా, ప్రస్తుత మురడి తెదేపా ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్.. పార్టీలో క్రియాశీలకంగా హీరేహాళ్ లో ఉన్న బీసీ నాయకుడగా, పార్టీలో దూకుడుగా ముందున్న తలారి గంగాధర కు హీరేహాళ్ మండల కన్వీనర్ పదవి అయినా దక్కేనా అంటూ తన అభిమానులు, పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నారు. ఇది ఇలా ఉండగా హీరేహాళ్ మండల కన్వీనర్ పదవి బీసీలకు ఇస్తారా లేక దళితులకు ఇస్తారా, రెడ్డి సామాజిక వర్గానికి ఇస్తారా అంటూ మండలంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. వాల్మీకి సామాజిక వర్గం నుంచి తలారి గంగాధర్, కల్యం తిప్పే స్వామి, దొడగట్ట రామాంజనేయులు, ముందు వరుసలో ఉండగా, దళిత సామాజిక వర్గం నుంచి ఓబులాపురం మాజీ సర్పంచ్ సత్యప్ప గారి వెంకటేష్, హీరేహాళ్ కాడ్ సిద్ధ, ముందు వరుసలో ఉన్నారు. ఇందులో ఏ సామాజిక వర్గానికి వరించునో అనీ తెదేపా కార్యకర్తలు మండలంలో చర్చనీయంశమైంది... తలారి గంగాధర్ మండలంలో తనకంటూ యువతలో మంచు పట్టు ఉన్నట్లు తెలుస్తోంది. గత వైకాపా ప్రభుత్వంలో మండల పరిషత్ సమావేశాలలో పోరాడిన వ్యక్తిగా , ప్రతిపక్షంలో పార్టీ ఉన్నప్పుడు తన స్వరంతో మండల పరిషత్ సమావేశంలో దీటుగా ఎదిరిన నాయకుడుగా గంగాధర్ కు పేరు ఉంది. ఈ క్రమంలో పార్టీ అధిష్టానం తలారి గంగాధర వైపు మొగ్గు చూపుతోందా? లేదనే ? కొన్ని రోజులు వేచి చేయాల్సిన దుస్థితి నెలకొంది.

## పెత్తందారులపై తిరుగుబాటు చేస్తాం..

# మా హక్కులను కాపాడుకుంటాం

**- బడుగు ,బలహీన వర్గాలపై దాడులను నిరసిస్తూ జూలై 14న చలో సత్యసాయి జిల్లా కలెక్టరేట్**

**- భారీ ఎత్తున తరలిరావాలని ఎస్సీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ ప్రజా సంఘాల నాయకుల పిలుపు**



**అనంతపురము మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో, ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటి ప్రజలపై పెత్తందారులు, అగ్రవర్ణాల దాడులు, బెదిరింపులు, దౌర్జాన్యాలకు వ్యతిరేకంగా జూల్కె 14న చలో సత్యసాయి కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటి ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ ప్రజా సంఘాల నాయకులు పిలుపుని చ్చారు. ఆదివారం మడకశిర పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చలో కలెక్టరేట్ పోస్టర్లను ఎస్సీ,ఎస్సీ,బీసీ,మైనారిటి ప్రజా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ జనసంఘం జాతీయ అధ్యక్షులు దాసగానిపల్లి కుళ్లాయప్ప, బహుజన చ్కెతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ, జ్కె భీమ్ రామాంజినేయులు, పామిడి ఓబిలేసు,బీసీ సమన్వ య కమిటీ చ్కెర్మన్ ఆదినారాయణ,బాబు ప్రసాద్, తిరుపతయ్య,ఆవులబాబు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటి ప్రజలపై దౌర్జాన్యపరుల దాడులు, వేధింపులలు, వారు ఎదుర్కొంటున్న సమస్యల సమస్యలపై చలో సత్యసాయి కలెక్టరేట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ముఖ్యంగా కొంత మంది పెత్తందారులు, దౌర్జాన్యపరులు బలహీన వర్గాలను అణగదొక్కాలని చూస్తున్న ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ వర్గాలను కాపాడుకోవడానికి పోరాటానికి ఎస్సీ,ఎస్సీ,బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు. అడవి బహుబలి భూముల వ్యవహారంలో ఆదినారాయణ దాడిని, నా పై చేస్తున్న ఆరోపణలకు త్వరలోనే పూర్తిస్థాయి వివరణ ఇస్తామని కుళ్లాయప్ప తెలిపారు. అడవి బహుబలి భూములను ఆదినారాయణ యాదవ్ లేదా, ఆయన వర్గీయులు లాక్కుంన్నారంటే కచ్చితంగా, వాటిపై పోరాడుతామని, ఎవరైనా బాధితులు ఉంటే జూల్కె 14న కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల భవిష్యత్ కోసం పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. చలో సత్యసాయి కలెక్టరేట్‌కు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా, మడకశిర నియోజకవర్గంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటి ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి దృష్టికి భూ నిర్వాసితుల గోడు

**- అమరావతికి తరలిన బాధిత రైతులు**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కారణంగా విలువైన భూములు కోల్పోతున్న తమకు మార్కెట్ విలువ మేరకు పరిహారం అందించాలని ఆందోళన చేస్తున్న ఫలితం లేకపోవడంతో తమ కష్టాలు నష్టాలు, తమ గోడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లడానికి రాజధాని అమరావతికి ఆదివారం వెళుతున్నట్లు బాధిత రైతులు తెలిపారు. ముదిగుబ్బ-పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కారణంగా పట్టణ శివారులో కోట్లాది రూపాయల విలువ చేసి భూములు కోల్పోతున్నామని, తమకు స్థానిక మార్కెట్ ధర మేరకు పరిహారం అందించాలంటూ గత 30 రోజులుగా బాధిత రైతులు ఆందోళన చేస్తున్నా మని, తమకు జరిగిన నష్టాన్ని ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తెచ్చినా ఫలితం లేకపోవడంతో తమకు తగు న్యాయం చేయాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్ళడానికి తాము అమరావతికి వెళుతున్నామన్నారు. పట్టణ శివారులో మార్కెట్ ధర మేరకు కదిరి సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు రికార్డుల మేరకు ఎకరా భూమి కోటి 20 లక్షల రూపాయలు ఉందన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి స్వీక రించిన భూములకు గతంలో నామమాత్రపు పరిహారం అందించడం జరిగిందన్నారు. రెండోసారి సేకరిస్తున్న భూములకు అదే పరిహారం ప్రకటించడంతో గత్యంతరం లేని స్థితిలో తాము ఆందోళనను చేపట్టామన్నారు. రహదారి నిర్మాణానికి సేకరించిన భూములలో అత్యంత విలువైన సాగు భూములు, గృహ నివేశ స్థలాలు ఉన్నాయన్నారు. పలువురు నిరుపేదలు అప్పులు చేసి పట్టణ శివారులో ఇంటి స్థలాలు కొనుగోలు చేయడం జరిగిందని వారి భూములను రహదారి నిర్మాణానికి సేకరించడంతో వారు వీధిన పడ్డారన్నారు. సాగు భూములు కోల్పోతున్న రైతులు తమ భవిష్యత్తు ఉనికి కోల్పోయే ప్రమాదం ఉంది అన్నారు. గతంలో ముదిగుబ్బ పుట్టపర్తి జాతీయ రహదారి రెండు వరుసల నిర్మాణాన్ని కారణంగా తమకున్న భూములలో సగం కోల్పోయామని, ప్రస్తు తం రహదారి విస్తరణ చేపట్టి నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి, సర్వీస్ రోడ్ల అవసరాలకు మరింతగా భూముల సేకరణ చేపట్టడంతో సర్వం కోల్పోయి వీధిన పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. గతంలో ఎప్పుడో ఉన్న ధరల మేరకు పరిహారం కాకుండా ప్రస్తుతం మార్కెట్ ధరల మేరకు పరిహారం ప్రకటించి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ నాయుడు, హనుమంతు, విశ్వనాథ్, సనత్ ప్రభాకర్ నాయుడు, రఘునాథ్ శాస్త్రి, బాలరాము, బాల నారాయణ స్వామి, ముని కుమార్, నారాయణ పలువురు రైతులు పాల్గొన్నారు.



## పుట్టినిల్లు ఆశ్రమం వద్ద అన్నదానం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డాక్టర్ .ఎస్. నిర్మలమురళి, ట్రస్ట్ ఉపాధ్యక్షుడు కవీన్ ఆదిత్య ఆధ్వర్యంలో పుట్టినిల్లు ఆశ్రమం వద్ద పేద ప్రజలకు అన్నదానం చేశారు. ఆషాడ మాసం దేవీ నవరాత్రులను పురస్కరించుకొని ఆదర్శనగర్ లోని పుట్టినిల్లు ఆశ్రమం వద్ద ఆదివారం పేద ప్రజలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యుల సహకారంతోనే పేదల ఆకలి తీరుస్తున్నామని సంతోషంగా ఉందని చెప్పారు. మనం ఎన్ని కార్యక్రమాలు చేసిన పేదల ఆకలి తీర్చినప్పుడు ఉన్న సంతృప్తిలో ఏ పనిలోనూ ఉండదన్నారు. పేదల ఆకలి తీర్చడానికి ట్రస్ట్ సభ్యుల సహకారంతో మరింత కృషి చేస్తామని తెలిపారు. వీలున్న ప్రతి ఒక్కరు అన్నదానం చేసి పేదల ఆకలి తీర్చాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అమ్మని, మణిదీపు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

## ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వివిఎం రవిశంకర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల్లోని ఎస్సీ ,ఎస్టీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలోని జిల్లా సెలక్షన్ కమిటీ ల ద్వారా, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా వెంటనే భర్తీ చేయాలని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వివిఎం రవిశంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎన్జీవో హెూంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బ్యాక్లాగ్ ఖాళీలు భర్తీ గురించి ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల బ్యాక్లాగ్ ఉద్యోగాల ఖాళీలు వేల సంఖ్యలో పేరుకుని పోయాయని తెలియజేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన స్టేట్ సబార్డినేట్ రూల్స్ 22 (హెచ్ ) ప్రకారం జనరల్ రిక్రూట్మెంట్ ప్రకటన జరిపిన వెంటనే ఒక సంవత్సరం లోపు బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసే జనరల్ ఉద్యోగ ప్రకటనలు కంటే ముందుగా క్యారీ ఫార్వర్డ్ అయిన ఉద్యోగాలు అన్నిటికీ కూడా ప్రకటనలు విడుదల చేయాలని తద్వారా ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు సీనియారిటీ కోల్పోకుండా చూడాలని కోరారు.

## ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసుకు ఘన సన్మానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహా ఆవిష్కరణ ఆదివారము రాప్తాడు మండల కేంద్రంలో భీమ్రావు యువజన సంఘం ఆధ్వర్యంలో దళిత కుల సంఘాలు, విగ్రహ దాత ప్రొఫెసర్ సాకే రాజేష్ కుమార్ స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుంటిమద్ది ఓబులేసును దళిత సంఘాల నాయకులు శాలువా కప్పి మెమెంటో అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, చంద్రచర్ల హరి జెన్నె చిరంజీవి తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ పెద్దన్న, జయరాం, నాగేంద్ర, నాగప్ప ఓబులేసు, రమేష్ ,ముత్యాలు, నాగప్ప కృష్ణమూర్తి రమేష్ ,బాబు, నిరంజన్, రవి, సోము, శివయ్య ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ మండల మహాసభ



తనకల్లు, మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండల రెండో మహాసభ కార్యక్రమం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ హాజరై సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో పేదవాడి సమస్యలు అలాగే ఉన్నాయని నిరుద్యోగం, ఉపాధి, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇవాళ అన్నారు. తనకల్లు మండలం లో నిరుపేదల కోసం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహించి పేదలు ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకోవడం జరిగిందని దానిని నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తే సహించబోమన్నారు. మండల పరిధిలోని బొంతలపల్లి గ్రామంలో దాదాపు నూరు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాల గురైతే రెవిన్యూ యంత్రాంగం తో పాటు ఇతర శాఖలు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలపాలన్నారు. సిపిఐ కదిరి నియోజకవర్గ కార్యదర్శి పవన్ మాట్లాడుతూ తనకల్లు మండల ప్రజలు ఇక్కడ ఉపాధి లేక బెంగళూరు తదితర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని, వారికి పరిశ్రమల స్థాపనతో ఉపాధి కల్పించాలన్నారు. ప్రజల సహకారంతో భారత కమ్యూనిస్టు పార్టీ మండల రెండో మహాసభను విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులు, పార్టీ సాను భూతిపరులకు మండల కన్వీనర్ రెడ్డప్ప కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కదిరప్ప, మండల రైతు సంఘం నాయకులు చౌడప్ప యాదవ్, ఇక్బాల్ , కదిరి పట్టణ సహాయ కార్యదర్శి మధు నాయక్, ఈశ్వరయ్య శ్రీరాములునాయుడు, రమణ, చంద్ర, సుగుణమ్మ, నాగమణి, గీత, అనసూయమ్మ, బాలు, రెడ్డెప్ప, శ్రీనివాసులు, వెంకటేష్, పార్టీ కార్యకర్తలు ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు హనుమంతరెడ్డి జన్మదిన వేడుకలు



హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం సమీపంలోని సేవ మందిరం లోని అందుల బాల బాలికల పాఠశాల ప్రశాంతి నిలయం వృద్ధాశ్రమం లో ఆదివారం వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంత రెడ్డి 49 వ జన్మదినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు ఆధ్వర్యం లో అందుల బాల బాలికలు,వృద్ధాశ్రమ వృద్ధుల మధ్య విడివిడిగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కొటిపి హనుమంత రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఆయన ఎంతో దృఢ సంకల్పంతో ఉదయం అందుల బాల బాలికల పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్నం ప్రశాంతి నిలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ఏడాది అందుల బాల బాలికలు, వృద్ధాశ్రమ వృద్ధుల మధ్య తన యొక్క జన్మదినోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని కొటిపి హనుమంత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకుడు కొండూరు వేణుగోపాల్ రెడ్డి .నాయకులు కొల్లకుంట ఆనంద్ రెడ్డి, సి ఎన్ పీ నాగరాజ్.నవీన్ రానా.మోతుక పల్లెఅనిల్. రాజేష్ యాదవ్ ,నారాయణ,బాల శివారెడ్డి, సూర్యనారాయణ కంచనపల్లి రవి తదితరులు పాల్గొన్నారు

## జులై 4,5 తేదీలలో ఆర్టీసీ కార్మికుల సమ్మె...

**- సమస్యల పరిష్కారానికి నిరసన జలం వినిపించిన ఏపీపీ టీడీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆర్టీసీలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కార్మికులు జులై 4,5 తేదీలలో ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తెలిపారు. ఆదివారం ఆ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, పి ఎస్ ఖాన్ స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి వద్దనున్న పదోన్నతులపై వెంటనే అనుమతులు ఇవ్వాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సిబ్బందితో నడపాలన్నారు. జనవరి 2025 నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు గ్రాట్యూటీ, అదేవిధంగా 2022 నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు టెర్మినల్ ఎన్కాష్మెంట్ చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. బకాయిలను 18 శాతం వడ్డీతో చెల్లించాలని కోరారు. కాలం చెల్లిన బస్సులు బ్రేక్ డౌన్ కు సిబ్బందిని బాధ్యులను చేసి అక్రమంగా పనిష్మెంట్లు ఇవ్వకూడదన్నారు. ఈహెచ్ ఎస్ ద్వారా సరైన వైద్యశాల కార్యాలు అందనందున ఆర్టీసీ ఉద్యోగులకు విలీనంకు ముందున్న పాత పద్ధతిలోనే వైద్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోశాధికారి రామకృష్ణ, జోనల్ కమిటీ సభ్యులు కొండయ్య, రీజనల్ చీఫ్ అడ్వైజర్ మల్లికార్జున, విశ్వనాథ్ రెడ్డి, ఓబులరత్నం గోపాల్ కల్లప్ప పాల్గొన్నారు.